నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి
బుధవారం 2 జులై 2025 పేజీలు 8




# విగ్రహాలు తొలగవు.. రోడ్డు పనులు సాగవు..

- నత్త నడకన కొనసాగుతున్న జాతీయ రహదారి పనులు
- విగ్రహాల తరలింపు కు 40లక్షలు, జ్యోతిరావు పూలే విగ్రహనికి 60 వేయిలా..!
- విగ్రహాల తొలగింపు లో నిర్లక్ష్యం, వహిస్తున్న మున్సిపల్, తహసిల్దార్ అధికారులు



జడ్చర్లలో రోడ్డు పై అచేతనంగా ఉన్న జ్యోతిరావు పూలే విగ్రహం



జ్యోతిరావు పూలే విగ్రహం రోడ్డు పై ఉంచి పనులు చేపడుతున్న దృశ్యం



జడ్చర్ల సిగ్నల్ గడ్డ దగ్గర ట్రాఫిక్ జామ్ అయిన దృశ్యం

**జడ్చర్ల అర్బన్, మేజర్‌న్యూస్:** జడ్చర్ల పట్టణంలో ఏళ్ల తరబడి నడుస్తున్న జాతీయ రహదారి పనులు నత్తకు నడక నేర్పుతున్నట్లుగా ఉంది. హైవే పనులు చేపడుతున్న కాంట్రాక్టర్, అధికారుల నిర్లక్ష్యం కారణంగా పట్టణ ప్రజలతో పాటు కల్వకుర్తి, నాగర్ కర్నూల్ వైపు వెళ్ళే భారీ వాహనాలకు నిత్యం ట్రాఫిక్ సమస్యలు తీరడం లేదు. నిజానికి ఈ రోడ్డు పనులు ఎప్పుడో పూర్తి కావలసి ఉన్న కానీ సిగ్నల్ గడ్డ దగ్గర ఉన్న బ్రిడ్జి పనులు నిదానంగా సాగడంతో

2లో



***ప్రజా సంఘాల నాయకులు ఒప్పుకోవడం లేదు, కమీషనర్ లక్ష్మారెడ్డి*** : పట్టణంలోని సిగ్నల్ గడ్డ దగ్గర ఉన్న జాతీయ నాయకుల విగ్రహాల తొలగింపు కోసం ఎన్నిసార్లు ప్రజా సంఘాల, కుల సంఘాల, రాజకీయ నాయకులతో సమావేశాలు నిర్వహించిన అందుకు వారు ఒప్పు కోవడం లేదు. ఇక విగ్రహాల తొలగింపు కోసం నిధుల కేటాయింపు జాతీయ రహదారి విస్తరణ అధికారులదే బాధ్యత. మాకు ఎలాంటి సమాచారాం లేదు అలాగే ఆ నిధులు కూడా వారి దగ్గరే ఉన్నాయి. విగ్రహాల తరలింపు కోసమని జిల్లా అధికారుల నుంచి కూడా ఇప్పటి వరకు మాకు ఎలాంటి సమాచారాం అందలేదు. అధికారులు ఉత్తర్వులు జారీ చేస్తే రెవెన్యూ, పోలీసు శాఖల సమన్వయంతో విగ్రహాల తరలింపు చేపడతాం.



***మహానియుడికి అవమానం, బలవర్ధన్ గౌడ్, బిజెపి జిల్లా స్పోక్ పర్సన్ :*** జడ్చర్ల పట్టణంలో చేపట్టిన జాతీయ రహదారి విస్తరణ పనులకు మేము ఎప్పుడూ మద్దతుగానే ఉంటాం. కానీ అక్కడున్న మహనీయుల విగ్రహాల తొలగింపు కోసం అధికారులు ఒక్కో విగ్రానికి దాదాపు 5లక్షల రూపాయలు కేటించగా బిసి నాయకుడు సాక్షతు డాక్టర్ బాబా సాహెబ్ అంబేడ్కర్ కు ఆదర్శ ప్రాయుడైన మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహ తరలింపుకు మాత్రం కేవలం 61000 మాత్రమే కేటాయించడం ఆయనతో పాటు యావత్ సమాజాన్ని అవమాన పరచినట్లుగానే భావిస్తున్నాం. మాకు అధికారులు ఇచ్చే ఆ చిల్లర డబ్బులు వద్దు కేవలం మహనీయుడి విగ్రహ ఏర్పాటుకు స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో అయిన లేదా మరో మంచి చోట అయిన అధికారులు స్థలం చూపిస్తే మేమే ఆ విగ్రహాన్ని ఏర్పాటు చేసుకుంటాం.

# కలెక్టరేట్‌లో బయోమెట్రిక్ హాజరు తప్పనిసరి

- గురుకులాల్లో మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలి
- ప్రజావాణి, సీఎం దరఖాస్తులకు వారం రోజుల్లో పరిష్కారం ఇవ్వాలి
- జిల్లా అభివృద్ధిపై సమీక్ష నిర్వహించిన కలెక్టర్



**నాగర్‌కర్నూల్, మేజర్‌న్యూస్:** జిల్లా అభివృద్ధి కార్యక్రమాలపై దిశా నిర్దేశం చేసిన, నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, జిల్లా అదనపు కలెక్టర్లు ,జిల్లాలోని వివిధ శాఖల అధికారు లతో కలిసి జిల్లా అభివృద్ధి మరి యు సంక్షేమ కార్యక్రమాల అమలు పై సమీక్ష నిర్వహించారు. మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించిన జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, జిల్లాలోని వివిధ శాఖల జిల్లా అధికారులతో సమావేశమై జిల్లా అభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాల అమలుపై సమీక్ష నిర్వహించారు. కార్యక్రమాల పురోగతి, అమలులో ఉన్న అడ్డంకులు, ప్రజలకు అందుతున్న సేవలపై సమగ్రంగా చర్చ జరిగిం ది. అధికారులంతా సమన్వయంతో పనిచేసి, లక్ష్యాలను నిర్దిష్టంగా చేరుకోవాలని కలెక్టర్ సూచించారు. అభివృద్ధి కార్యక్రమాల్లో పారదర్శకత, వేగవంతమైన అమలు మీద దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, మాట్లాడుతూ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని అన్ని శాఖల అధికారులు, సిబ్బంది తప్పనిసరిగా బయోమెట్రిక్ హాజరు విధానాన్ని విధిగా పాటించాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అధికా రులను ఆదేశించారు. సమయపాలన పాటించని అధికారులు సిబ్బందిపై కఠిన చర్యలు ఉంటాయని, తను ఆకస్మికంగా కార్యాలయాన్ని సందర్శించేటప్పుడు సిబ్బంది అందుబాటులో లేకుంటే చర్యలు తీసుకుంటామని కలెక్టర్ సూచించారు. ప్రతిశాఖకు సంబంధించిన పురోగతిపై విడివిడిగా సమీక్షా సమావేశాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆయా సమావేశాలకు సంబంధిత శాఖల జిల్లా అధికారులు పూర్తిస్థాయి పురోగతి వివరాలతో తప్పని సరిగా హాజరుకావాలని సూచించారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలులో వేగం పెంచేందుకు, శాఖల పని తీరును సమీక్షించడం అవసరమని ఆయన పేర్కొన్నారు. అధికారులన్నీ సమర్థవంతంగా పనిచేయాల ని, లక్ష్యాలను గడువులోపు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. వివిధ శాఖల నుండి కలెక్టర్ అనుమతికై వచ్చే ప్రతి ఫైల్‌ను ఈ ఆఫీస్ ద్వారానే

# విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

- విద్యార్థులకు వడ్డించే ముందు సూపర్వైజర్లు భోజనాన్ని రుచి చూడాలి
- వనపర్తి కేజీబీవీని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్



**వనపర్తి ప్రతినిధి మేజర్‌న్యూస్:** ప్రభుత్వ విద్యా సంస్థల్లో చదివే విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని, వారికి భోజనాన్ని వడ్డించే ముందు సూపర్వైజర్లు తిని రుచి చూడాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు.మంగళవారం జిల్లా కేంద్రంలోని మర్రికుంటలో ఉన్న కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంను కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. పాఠశాలలోని వంటశా లను తనిఖీ చేసిన కలెక్టర్ విద్యార్థులకు నాణ్యమైన భోజనం మాత్రమే వడ్డించాలని సూచించారు. విద్యార్థులకు ఆహారాన్ని వడ్డించే ముందు సూపర్వైజర్లు తినే రుచి చూడాలని సూచించారు. విద్యార్థులకు అవస రమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. అనంతరం స్టాక్ రిజిస్టర్ లను తనిఖీ చేశారు. నాణ్యమైన బియ్యం సరఫరా చేయకపోతే స్టాక్ ను అనుమతించవద్దని చెప్పారు. అదేవిధంగా, పాఠశాలకు సంబంధించి గతేడాది పదో తరగతి, ఇంటర్ విద్యార్థుల ఫలితాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించే విధంగా వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని సూచించారు. ఈ సందర్భంగా ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడారు.



సూర్య
www.suryaa.com
బుధవారం
2 జులై 2025

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు ఒత్తిడి, భయంలేని విద్యాబోధన చేయాలి

### - జిల్లా ఇంటర్మీడియట్ అధికారి ఎర్ర అంజయ్య
### - పెబ్బేరు ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన డీఐఈఓ



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** ఈరోజు ప్రభుత్వ జూనియర్ కళాశాల పెబ్బేరు కు, వనపర్తి జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి ఎర్ర అంజయ్య అకస్మిక తనిఖీ చేయడం జరిగింది. మొదటి సంవత్సరం విద్యార్థులు తరగతి గదిలోకి వెళ్లి విద్యార్థులకు పలుసూచనలు చేయడం జరిగింది. ప్రతి స్టూడెంట్ సమయపాలన పాటించాలని, క్లాస్ రూమ్‌లో జరిగే అన్ని సబ్జెక్టులను రోజువారీగా ఇంటిదగ్గర చదువుకొని ప్రాక్టీస్ చేయాలని, ఒత్తిడి లేని భయం లేని చదువును ప్రతి విద్యార్థి కొనసాగించాలని, క్లాసులో అందరు సబ్జెక్టు లెక్చరర్స్ ఉన్నారు, మీకు ఎలాంటి డౌట్స్ ఉన్నా అధ్యాపకులు నాటికి తెలుసుకోవాలని తెలుపుతూ, ఈ సంవత్సరం ఎంపీసీ మరియు బైపిసి విద్యార్థులకు, జెఈఈ, మెయిన్స్, నీట్, ఎంసెట్ సంబంధించిన ఖాన్ అనే సంస్థ నుండి విద్యార్థులకు ఈ సంవత్సరం నుండి కోచింగ్ ఇప్పించబడినని తెలియజేయడం జరిగింది. గత సంవత్సరంలో మీ కళాశాలలో చదివిన విద్యార్థులకు కలెక్టర్ చేతుల మీదిగా ఎక్కువ మార్కులు తెచ్చుకున్న విద్యార్థులకు ప్రశంస పత్రం అందజేయడం జరిగిందని, ప్రభుత్వం నుండి వచ్చే అవకాశాలను స్కాలర్షిప్లను, ఉచిత పాఠ్యపుస్తకాలను, మంచి ఆటలు సద్వినియం చేసుకోవాలని విద్యార్థులు సూచించడం జరిగింది. ఈ సంవత్సరం విద్యార్థులకు హాస్టల్ వసతి కల్పించడానికి మా వంతుగా ప్రయత్నం చేస్తామని తెలిపారు. కళాశాల అధ్యాపకులతో మీటింగ్ ఏర్పాటు చేసి అన్ని రికార్డులను పరిశీలించడం జరిగింది. గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం విద్యార్థుల సంఖ్య పెంచడానికి కళాశాల అధ్యాపకులు బాగా కృషి చేసినందుకు అధ్యాపకులు అందరినీ అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి ఎర్ర అంజయ్య, కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపల్ ఓబుల్ రెడ్డి అధ్యాపకులు బోధ నేతర సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ వైద్యుల దినోత్సవం



**నవాబుపేట్ మేజర్‌న్యూస్:** భారతదేశవైద్యుడు,స్వాతంత్ర్య సమరయోధుడు, రాజకీయవేత్త విద్యావేత్త ప్రముఖ వైద్యుడు డాక్టర్ బిధాన్ చంద్ర రాయ్ జన్మదినం, వర్ధంతి సందర్భంగా,జూలై 1వ,తేదీన జాతీయ వైద్యుల దినోత్సవం నిర్వహిస్తున్నారు. వైద్య,ప్రజా సేవ రంగంలో ఆయన చేసిన కృషికి గౌరవిస్తూ, మంగళవారం మండల ప్రభుత్వ ప్రాథమిక వైద్య అధికారి డాక్టర్ శ్రావణ్ కుమార్ కు మండల కేంద్రంలోని న్యూ గీతాంజలి హై స్కూల్ ప్రిన్సిపాల్ అరుణ ఆధ్వర్యంలో విద్యార్థులు ర్యాలీగా వైద్య కేంద్రానికి వచ్చి డాక్టర్ కు,వైద్య సిబ్బందికి"డాక్టర్స్ డే"శుభాకాంక్షలు తెలుపుతూ వారి చేత కేక్ కటింగ్ చేయించారు. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ సిటిజన్ ఫోరం సభ్యులు, ప్రాథమిక వైద్య కేంద్రం సిబ్బంది,న్యూ గీతాంజలి హై స్కూల్ వైస్ ప్రిన్సిపాల్ కృష్ణయ్య,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్స్ సేవలు మరువలేనివి సామాజిక విప్లవకారుడు ప్రేమ్ కుమార్



**గద్వాల ప్రతినిధి మేజర్‌న్యూస్:** రోగుల పట్ల డాక్టర్లు చేసే సేవా ఎంతో విలువైనవి అని. సొంత కుటుంబ సభ్యులు చెయ్యలేని సేవ డాక్టర్స్ చేస్తారని డాక్టర్ డే సందర్భంగా సామాజిక విప్లవకారుడు ప్రేమ్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన ఇటిక్యాల పీ హెచ్ సి మెడికల్ ఆఫీసర్ బి.రాధిక ను మర్యాద పూర్వకంగా కలిసి పూల బొకే. శాలువ తొ సన్మానించారు. రోగుల ప్రాణాలు కాపాడడం లొ కీలక పాత్ర పోషిస్తూ. రోగులకు మానసిక ధైర్యం నింపుతూ. వారి ఆరోగ్య పై డాక్టర్లు చూపుతున్న శ్రద్ధ ఎంతో అభినందనీయం అని. డాక్టర్లు. వారి సేవ మరిచిపోలేనివని. అలాగే రోగులు. వారి తరుపున హాస్పిటల్ వచ్చే బంధువులు డాక్టర్స్ కి సహకరించి డాక్టర్స్ నుండి మెరుగైన వైద్యం చేయించుకోవాలని. డాక్టర్స్ పట్ల దురుసు గా ప్రవర్తించడం తగదని.మన కు సేవ చేసే డాక్టర్స్ ను ప్రేమ తొ అభిమానించాలని నేషనల్ డాక్టర్స్ డే సందర్భంగా ఆయన అన్నారు.

## బాల్య వివాహాలను అరికట్టాలి

### - చైల్డ్ ప్రొటెక్షన్ కమిటీ ఆధ్వర్యంలో కమిటీ ఏర్పాటు
### - రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ప్రెసిడెంట్ : చిన్నమ్మ తామస్



**పెద్దమందడి మేజర్ న్యూస్:** పెద్దమందడి మండల పరిధిలోని వీరాయిపల్లి, దొడగుంటపల్లి గ్రామాలలో మంగళవారం రోజున జిల్లా బాలల పరిరక్షణ విభాగం, రూరల్ డెవలప్మెంట్ సొసైటీ వారి ఆధ్వర్యంలో గ్రామస్థాయి బాలల పరిరక్షణ కమిటీ ఏర్పాటు మరియు బలోపేత సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ప్రెసిడెంట్ చిన్నమ్మ థామస్, మాట్లాడుతూ బాలల పరిరక్షణ కమిటీ ద్వారా గ్రామంలో బాల్యవివాహాలను అరికట్టడం, బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించడం, బాలల హక్కులను కాపాడడం వంటి కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిపిఓ రాంబాబు, ఎంఈఓ విష్ణు, గ్రామ పంచాయతీ కార్యదర్శి వెంకటేష్, సోషల్ మొబిలైజర్ కన్నన్ కుమార్ ,అంగన్వాడి టీచర్స్ జ్యోతి,రజియా బేగం, స్కూల్ హెచ్ ఎం.పుల్లారెడ్డి,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ వైద్యుల దినోత్సవం



**మక్తల్ మేజర్‌న్యూస్ :** ఈ నెల1న మంగళవారం జాతీయ వైద్యుల దినోత్సవంను పురస్కరించుకొని మక్తల్ పెన్షనర్స్ సంఘం అధ్యక్ష కార్యదర్శులు బి.గోపాలం, బి.భాస్కర్ పట్టణ కేంద్రంలోని గవర్నమెంట్ హాస్పిటల్ డాక్టర్స్ వినీత, కౌశిక్ రెడ్డి, జువెరాబేగం లను, అలాగే గద్వాల్ డిహెచ్ యం ఓ డాక్టర్ సిద్ధప్పకు మెమెంటో, శాలువాతో ఘనంగా సన్మానించి జాతీయ వైద్యుల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా బి గోపాలం మాట్లాడుతూ మన దేశంలో 1991 నుండి జాతీయ వైద్యుల దినోత్సవం జరుపుకుంటున్నారని, పశ్చిమ బెంగాల్ కు చెందిన భారతరత్న పురస్కార గ్రహీత బీసీ రాయి 1882 జులై 1 జననము అలాగే అదే రోజు మరణం 1962 జులై 1న, జయంతి జులై 1 ని వైద్యుల దినోత్సవం ను జరుపుకుంటున్న మని, 2025 వైద్యుల దినోత్సవ థీమ్:-వైద్యుల అంకితభావము, కరుణ, సానుభూతి, వ్యక్తిగత త్యాగాలు, ఆ విశ్రాంత కృషిని గౌరవించడానికి అంకితం చేయబడిందని బి.గోపాలం తెలిపారు. మరికొందరు వృత్తి ధర్మానికి కట్టుబడి మానవతా విలువలతో సేవలందిస్తున్నారని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు సూర్య ప్రకాష్, మల్లికార్జున్, కిష్టయ్య గౌడ్, సయ్యద్ మౌలానా, సిద్ధి లింగయ్య, అమ్రేష్, రమేష్, రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

(మొదటి పేజీ తరువాయి)

విద్యార్థులు బట్టి విధానంలో కాకుండా ఫార్ములాలను అనుసరించి పాఠ్యాంశాలను నేర్చుకోవాలని సూచించారు. అలా చేయడం ద్వారానే గణితంలో మెరుగైన మార్కులను సాధించగలమని చెప్పారు. ఈ సందర్భంగా కలెక్టర్ గణిత శాస్త్రానికి సంబంధించి కొన్ని ప్రశ్నలను అడిగి విద్యార్థుల ద్వారా సమాధానాలను రాబట్టారు. పాఠశాలలో నాణ్యమైన భోజనం అందిస్తున్నారా అని విద్యార్థులను ప్రశ్నించిన కలెక్టర్, స్టాక్ వచ్చినప్పుడు విద్యార్థులు కూడా చెక్ చేయాలని సూచించారు. హరిజనవాడ ప్రభుత్వ పాఠశాల సందర్శన జిల్లా కేంద్రంలోని హరిజనవాడ లో ఉన్న ప్రభుత్వ పాఠశాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో ఉపాధ్యాయుల హాజరు పట్టికను కలెక్టర్ తనిఖీ చేశారు. ఉపాధ్యాయుల ందరూ సరైన7 సమయానికి వస్తున్నారా అని ఆరా తీశారు. విద్యార్థుల మార్కులను పరిశీలించిన కలెక్టర్, వెనకబడిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ జిల్లా కేంద్రంలోని గాంధీనగర్లో ఇందిరమ్మ ఇండ్లకు ఎంపికైన లబ్ధిదారులు అంజి, వెంకటమ్మ ఇంటి నిర్మాణ పనులను ప్రారంభించగా కలెక్టర్ కొబ్బరికాయ కొట్టి భూమి పూజ చేశారు. ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా ఇంటి నిర్మాణాన్ని పూర్తి చేసుకోవాలని సూచించారు. ఇంటి నిర్మాణంలో ఏమైనా సందేహాలు ఉంటే మోడల్ ఇందిరమ్మ గృహాన్ని సందర్శించి నివృత్తి చేసుకోవాలని సూచించారు. జి సి డి వో శుభలక్ష్మి, హౌసింగ్ డిఈ విఠోబా, తహసిల్దార్ రమేష్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఇతర అధికారులు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

## కలెక్టరేట్‌లో బయోమెట్రిక్ హాజరు తప్పనిసరి

(మొదటి పేజీ తరువాయి)

తనకు పంపించాలని కలెక్టర్ అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. ఈ-ఆఫీస్‌పై వివిధ కార్యాలయాల్లో పనిచేస్తున్న సిబ్బందికి పూర్తి అవగాహన కలిగి ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లా అధికారులు వారికి కేటాయించిన గురుకులాలను తప్పనిసరిగా సందర్శించాలని ఆదేశించారు. విద్యార్థుల సంక్షేమం, విద్యా ప్రమాణాల మెరుగుదల దృష్ట్యా, ప్రతి అధికారి వారానికి కనీసం ఒక్కసారి ఆయా గురుకులాలను సందర్శించాల్సిందిగా సూచించారు. విద్యార్థుల అవసరాలను నేరుగా తెలుసుకుని, అవసరమైన వనరులు, సౌకర్యాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు. గురుకులాల్లో బోధనాపద్ధతులు, వసతి, ఆహారం, ఆరోగ్య అంశాలపై సమీక్ష జరిపి, సమస్యలను పరిష్కరించేలా అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. గురుకులాల సందర్శన సమయంలో అధికారులు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందుతున్నదా లేదా అన్న విషయాన్ని ప్రత్యేకంగా పరిశీలించాలి. విద్యార్థుల కు పోషకాహారంతో కూడిన, రుచికరమైన భోజనం అందించేందుకు చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. భోజన నాణ్యతపై తరచూ సమీక్షలు జరిపి, అవసరమైతే వెంటనే మార్పులు చేయాలన్నారు. నాణ్యమైన భోజనం విద్యార్థుల ఆరోగ్యం, అభ్యాసంపై ప్రభావం చూపుతుందన్న విషయాన్ని గుర్తుంచుకుని, అందులో ఎలాంటి అలసత్వం ఉండకూడదని అధికారులను ఆదేశించారు. ప్రజావాణి ద్వారా మరియు ముఖ్యమంత్రి కార్యాలయం ద్వారా వచ్చే ప్రతిదరఖాస్తును వారం రోజుల్లోపే పరిష్కరించాలని ఆదేశించారు. ప్రతి దరఖాస్తును సమగ్రంగా పరిశీలించి, ప్రభుత్వ విధివిధానాలకు అనుగుణంగా ఉన్న దరఖాస్తులకు వెంటనే పరిష్కారం ఇవ్వాలని ఆయన సూచించారు. పరిష్కారం సాధ్యపడని దరఖాస్తుల విషయంలో తగిన కారణాలను స్పష్టంగా తెలుపుతూ, సంబంధిత నివేదికలను సమర్పించాలని అధికారులను ఆదేశించారు. ప్రజల నుండి వచ్చిన విజ్ఞప్తులను ప్రాధాన్యతతో తీసుకుని, బాధ్యతతో స్పందించాల్సిన అవసరం ఉందని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను పెండింగులో ఉంచకుండా వెంటనే పూర్తి చేయాలని అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. అభివృద్ధి పనుల్లో ఆలస్యం జరగకుండా, నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు . నాగర్ కర్నూలు జిల్లాను రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానంలో నిలబెట్టే విధంగా అధికారులు కృషి చేయాలని, తాము చేస్తున్న ప్రతి పని జిల్లాకు మంచి పేరు తీసుకురావాలనే దృక్పథంతో ఉండాలని, కృత నిశ్చయంతో ముందుకు సాగాలని, అభివృద్ధే లక్ష్యంగా వ్యవహరించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్లు అమరేందర్, దేవ సహాయం, కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## విగ్రహాలు తొలగవు.. రోడ్డు పనులు సాగవు..

(మొదటి పేజీ తరువాయి)

ఏళ్ల తరబడి రోడ్డు వేస్తున్నట్లు కాంట్రాక్టర్ కాలం గడుపుతున్నాడు. ఇది ఇలా ఉంటే గత కొన్ని నెలలుగా సిగ్నల్ గడ్డ సమీపంలో గల జాతీయ నాయకుల విగ్రహాల తొలగింపు కాస్త రసబసగా మారడంతో సమస్య తిరిగి మొదటికి వచ్చింది. జాతీయ నాయకుల విగ్రహాలు తొలగించేందుకు జాతీయ రహదారి అధికారులు దాదాపు 46 లక్షల రూపాయల నిధులు కేటాయించారు. ఒక్కో విగ్రహ తొలగింపుకు దాదాపు మూడు నుంచి ఆరు లక్షల రూపాయల వరకు కేటాయించగా బీసీల ఆరాధ్యుడైన మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహ తరలింపుకు మాత్రం కేవలం 61 వేలు మాత్రమే కేటాయించడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనం అంటూ బిసి సంఘాల నాయకులు ఆవేదన వ్యక్తం చేస్తూ విగ్రహాన్ని తొలగించేందుకు వీలు లేదని పట్టు పట్టుకుని కూర్చున్నారు. నిజానికి జాతీయ రహదారిలో బాగంగా తొలగిస్తున్న విగ్రహాలకు స్థానిక మున్సిపల్ , తహసిల్దార్ కార్యాలయ అధికారులు ఎస్టిమేషన్ వేయాల్సి ఉంటుంది. కానీ డిపార్ట్ మెంట్ అధికారుల మధ్య సమన్వయం లేక పోవడంతో సమస్యలు తీరడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. విగ్రహాల తొలగింపు సమస్య పై జిల్లా స్థాయి ఉన్నతాధికారులు స్పందించి తక్షణమే తొలగిస్తే రోడ్డు త్వరగా పూర్తి అయ్యి రవాణా సమస్యలు తిరుయని వాహన దారులు కోరుతున్నారు.

## మూతపడిన పాఠశాల ప్రారంభం



**కోడేరు, మేజర్‌న్యూస్ :** గత 8 సంవత్సరాల నుండి మూత పడిన వార్ల గుడిసెలు లోని ప్రాథమిక పాఠశాల ను మంగళవారం మండల విద్యాధికారి కే.భాస్కర్ శర్మ కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. గ్రామం లోని చిన్నారులు పాఠశాలలో చేరి నాణ్యమైన విద్యను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కాంప్లెక్స్ హెడ్ మాస్టర్ సుధారాణి బోర్డుపై ప్రాథమిక పాఠశాల వార్లగుడిసెలు పేరును రాసి ప్రారంభించారు. తెలంగాణ ప్రభుత్వం మూతపడిన పాఠశాలను తెరవాలని ప్రభుత్వ ఆదేశాల మేరకు ముగ్గురు పిల్లలతో వార్ల గుడిసెలు పాఠశాల ప్రారంభించినట్లు వారు తెలిపారు. ఈ పాఠశాలకు యుపిఎస్ పసుపుల నుండి ఎస్‌జిటి టీచర్ నరేష్‌ని డిప్యూటేషన్ పై పంపడం జరుగుతుందని మండల విద్యాధికారి తెలిపారు.

## 72 గంటల కాలేజ్ బందును విజయవంతం చేయాలి

### - స్కాలర్షిప్ రియంబర్స్మెంట్ విడుదల చేయాలి



**కల్వకుర్తి మేజర్‌న్యూస్.** 72 గంటల కాలేజ్ బందును విజయవంతం చేయాలని రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంతోష్ తెలిపారు. మంగళవారం పిడీఎస్ యు విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో కల్వకుర్తి వై ఆర్ఎం జూనియర్ అండ్ డిగ్రీ కళాశాలలో జులై (2 3 4) తేదీలలో 72 గంటల డిగ్రీ పీజీ ఇంజనీరింగ్ కాలేజ్ లు యూనివర్సిటీల బందును విజయవంతం చేయాలని పోస్టర్ ఆవిష్కరించారు, ఈ సందర్భంగా సంతోష్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 18 నెలలవుతున్న గాని ఇప్పుడు వరకు ఒక్క రూపాయి కూడా స్కాలర్షిప్ రియంబర్స్మెంట్ విడుదల చేయలేదన్నారు, విద్యార్థులు ఉన్నత విద్యకు వెళ్లడానికి సర్టిఫికెట్లు తీసుకునేటప్పుడు కాలేజీ యాజమాన్యాలు ఫీజులు అడిగితే పేద విద్యార్థులు ఫీజులు కట్టలేక ఇబ్బందులకు గురవుతున్నారన్నారు, రాష్ట్ర ప్రభుత్వం స్పందించి పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని కోరారు, లేని పక్షంలో సెక్రటేరియట్ను ముట్టడి చేస్తామని హెచ్చరించారు, వైఆర్ఎం కళాశాల ప్రిన్సిపాల్ సదానందం గౌడ్, విద్యార్థి నాయకులు కృష్ణ, వంశీ, అంజి, సాయి, విద్యార్థులు ఉన్నారు.

## కాజేసిన ఎస్బిఐ ఖాతాదారుల డబ్బులు తిరిగి జమ

### - చొరవ చూపిన కాంగ్రెస్ ఎన్నారై ఫోరం రాష్ట్ర కన్వీనర్ బొజ్జ అమరేందర్ రెడ్డి



**ఉప్పునుంతల మేజర్‌న్యూస్:** అచ్చంపేటలో ఎస్బిఐ వ్యవసాయ బ్యాంకులో వినియోగదారుల ఖాతాలో నుండి కోటి యాభై లక్షలు తన సొంత ఖాతాకు బ్యాంకులో పనిచేసే క్లర్కు జమ చేసుకున్నాడు. ఈ విషయము తెలుసుకున్న ఖాతాదారులు ఎస్బిఐ బ్యాంకు మేనేజర్ కు ఫిర్యాదు చేసిన తిరిగి ఇప్పించడంలో చాలా రోజులు జాప్యం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న ఉప్పునుంతల మండలం ఉప్పరపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ ఎన్నారై ఫోరం రాష్ట్ర కన్వీనర్ బొజ్జ అమరేందర్ రెడ్డి ఎస్బిఐ ఉన్నతాధికారులతో పలుమార్లు సంప్రదించి ఎస్బిఐ ఉద్యోగి నుంచి రికవరీ చేసి ఖాతాదారుల అకౌంట్లో తిరిగి జమ చేసినారు. ఈ విషయంపై చొరవ చూపిన కాంగ్రెస్ ఎన్నారై ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు బొజ్జ అమరేందర్ రెడ్డిని మరియు బ్యాంకు మేనేజర్ ని బాధితులు పూలమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఖాతాదారులు మాట్లాడుతూ మా డబ్బులు ఇప్పించినందుకు కాంగ్రెస్ రాష్ట్ర ఎన్ఆర్ఐ ఫోరం అధ్యక్షుడికి మరియు ఎస్బిఐ బ్యాంక్ మేనేజర్ కి కృతజ్ఞతలు తెలియజేశారు

## విజయవంతమైన ఉచిత కంటి వైద్య శిబిరం



**మక్తల్ మేజర్ న్యూస్** లయన్స్ క్లబ్ ఆఫ్ మఖ్తల్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతమైందని అధ్యక్షుడు డీవీచారి తెలిపారు. పాలమూరు కందూరు రాంరెడ్డి కంటి ఆసుపత్రి సౌజన్యంతో డిస్ట్రిక్ట్ విజన్ చైర్మన్ అనుకొండ శ్రీనివాసులు సహకారంతో నిర్వహించిన కంటి వైద్య శిబిరంలో 30 మంది గాను మహబూబ్‌నగర్ నందు రామ్ రెడ్డి కంటి హాస్పిటల్‌కు ఆపరేషన్ చేయించేందుకు తరలించామని అన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కోశాధికారి కె అంజన్ ప్రసాద్, ఎలక్ట్ ప్రెసిడెంట్ సత్య ఆంజనేయులు, ఎలక్ట్ కోశాధికారి స్వాగత్ సత్యం, సభ్యులు మామిళ్ల పృథ్వీరాజ్, వైద్య సిబ్బంది ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.

## అవసరమైన సేవ చేస్తేనే చక్కని గుర్తింపు

### - లయన్స్ మాజీ గవర్నర్ రాధాకృష్ణ




**నాగర్‌కర్నూల్, మేజర్‌న్యూస్:** సమాజంలో ప్రజలకు ఏది అవసరమో గుర్తించి వారి అవసరాలు తీర్చడమే లక్ష్యంగా స్వచ్ఛంద సంస్థలు పనిచేయాలని లయన్స్ మాజీ గవర్నర్ రాధాకృష్ణ పిలుపునిచ్చారు. నాగర్ కర్నూల్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఒక లక్ష రూపాయల వ్యయం తో జ్ఞానసరస్వతి దేవాలయం లో ఏర్పాటు చేసిన వాటర్ ప్యూరిఫైర్ ప్లాంట్ ను ఆయన ప్రారంభించారు. ఆలయం శ్రీశైలం వెళ్లే ప్రధాన రహదారి పై ఉండడం, ఆలయానికి అనుబంధం గా అనాధ బాలురను చేరదీసి వారిని సంరక్షిస్తున్న బాల కల్యాణ ఆశ్రమం ఉండడం, కమిటీ నిర్వహిస్తున్న నిత్య అన్నదాన కార్యక్రమమునకు చేయూతగా నీటి అవసరం గుర్తించి కమిటీ సభ్యుల కోరిక మేరకు క్లబ్ అధ్యక్షులు దొడ్ల రాధా రెడ్డి ఆధ్వర్యంలో క్లబ్ మాజీ అధ్యక్షులందరి సహాయంతో లక్షరూపాయలు ప్రోగుచేసి ఈ శుద్ధజల ప్లాంట్ ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ప్రస్తుత అధ్యక్షులు రాధారెడ్డి పదవీ కాలం ఈరోజు అనగా జూన్ 30వ తేది తో అయిపోవడం, అధ్యక్షులు గా చివరి రోజును లక్ష రూపాయల వ్యయంతో ఒక పర్మినెంట్ ప్రాజెక్ట్ తో ముగింపు చేయడం అభినందనీయమని రాధా రెడ్డి ని అభినందించారు. ఈ కార్యమానికి ఆర్థికంగా సహకరించిన దాతలను క్లబ్ కార్యవర్గం ఘనంగా సత్కరించారు. అందరికీ ఉపయోగ పడే చక్కని సేవా కార్యక్రమానికి నాయకత్వంవహించి సభ్యులతో డబ్బులు సేకరించి ప్లాంట్ ఏర్పాటు చేసినందుకు ఆలయ నిర్వాహకులు క్లబ్ అధ్యక్షులు రాధారెడ్డి ని ఘనంగా సన్మానించారు. కార్యక్రమం లో అధ్యక్షులు రాధా రెడ్డి తో పాటు కార్యదర్శి వాస లక్ష్మి, మాజీ గవర్నర్ రాధాకృష్ణ, రీజియన్ చైర్మన్ తెప్ప శ్రీను, కాబినెట్ సభ్యులు హకీమ్ విశ్వ ప్రసాద్, దొడ్ల రాజవర్ధన్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, మాజీ అధ్యక్షులు దర్శి రాజయ్య, రాచూరి వెంకట రాజ, దొడ్ల ఈశ్వర్ రెడ్డి, దొడ్ల ఇందుమతి, వాస రాఘవేందర్, రామ చంద్రారెడ్డి, ప్రేమ్ కుమార్ రెడ్డి, సభ్యులు నరేందర్ రెడ్డి, అమరేందర్ రెడ్డి శైలజ, లక్ష్మి, రజని, స్వరూప, భాగ్యలక్ష్మి మరియు ఆలయ కమిటీ సభ్యులు ఆకారపు విశ్వనాథం, దొడ్ల నారాయణ రెడ్డి లు పాల్గొన్నారు.

## ప్రకృతి రక్షణలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలి

### - ప్రముఖ డాక్టర్ చెన్నయ్య




**నాగర్‌కర్నూల్, మేజర్‌న్యూస్:** ప్రకృతిరక్షణలో ప్రతి ఒక్కరు బాగసామ్యులులో కావాలని ప్రముఖ డాక్టర్ చెన్నయ్య అన్నారు డివైఎఫ్ఐ ఆద్వర్యంలో జులై 1 నుండి 5 తేదీ వరకు మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు ఇందులో భాగంగా మంగళవారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో నీ రాంనగర్ కాలనీలో ఆయన మొక్క నాటి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచంలో అనేక మార్పులు సంభవిస్తున్నాయని వాటిని రూపుమాపే ఆయుధం మొక్కేనని ఆయన అన్నారు దేశంలో అనేక నగరాలలో వాయు కాలుష్యం ఏర్పడి ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్న తరుణంలో దేశ పౌరులందరూ కాలుష్య నివారణలో బాధ్యతగా కృషి చేయాలని ఆయన సూచించారు భావితరాలకు ఆస్తులు ఎన్ని ఇచ్చినా ఆక్సిజన్ లేకుంటే మానవ మనుగడమే ప్రశ్నార్థకంగా మారుతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు డివైఎఫ్ఐ యువజన సంఘం మొక్కలు నాటుదాం పర్యావరణాన్ని కాపాడుదాం అని కార్యక్రమాన్ని చేపట్టడం సంతోషించదగా విషయమని ఆయన పేర్కొన్నారు యువత చెడు అలవాట్లకు బానిసలు కాకుండా సమాజానికి దోహదపడే విధంగా మెలగాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నాగపూర్ మధు జిల్లా నాయకులు కుర్మయ్య సుల్తాన్ శివ రాము తదితరులు పాల్గొన్నారు

## ఈనెల 9న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేద్దాం

### - సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి గోవింద్ రాజ్



**మక్తల్ మేజర్‌న్యూస్:** ఈనెల 9న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని సిఐటియు సహాయ కార్యదర్శి గోవింద్ రాజు అన్నారు. మండల పరిధిలోని కర్ని పిహెచ్‌సి డాక్టర్ తిరుపతికి ఆశ వర్కర్లతో కలిసి సమ్మె నోటీసును గోవింద్ రాజ్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులను కట్టు బానిసత్వంలోకి నెట్టే నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలని, కార్మికులకు కనీస వేతనం 26, వేల రూపాయలు ఇవ్వాలని, ప్రైవేటీకరణ ఆపాలని కోరుతూ దేశవ్యాప్తంగా ఈ నెల 9 న జరుగు సార్వత్రిక సమ్మెలో ఆశా కార్యకర్తలు పాల్గొంటారని దశబ్ద కాలంగా కార్మిక వర్గం అనేక త్యాగాలు, పోరాటాలతో సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్లను తీసుకొచ్చి వాటి అమలుకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తీవ్రంగా ప్రయత్నిస్తున్నది. ఈ చర్యల వల్ల భారత రాజ్యాంగంలో ఆర్టికల్ 19 సి ఆర్టికల్ 21, 24,39 డి కి విరుద్ధమైనవి. కోడ్స్ అమలు అయితే కార్మికులకు సంఘం పెట్టుకునే హక్కు సంఘటిత ఉపాధి ఉద్యోగ భద్రత పీఎఫ్ ఈఎస్ఐ వంటి చట్టబద్ధ సౌకర్యాలకు కార్మికులకు పొట్ట కొడుతున్న కేంద్ర ప్రభుత్వ బిజెపి విధానాలు నిరంకుశ విధానాలకు వ్యతిరేకంగా ఈనెల తొమ్మిదిన జరిగే సమ్మెలో మక్తల్ మండలంలోని ఆశలు అందరూ పాల్గొంటారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకురాలు గోవిందమ్మ, యశోద, అమీనా బేగం, అనిత స్వప్న, ఇందిరమ్మ, రాధిక, ఆశ బి, తిరుపతమ్మ, బి అనిత, జి వెంకటమ్మ, ఏం రాధమ్మ, ఏ లక్ష్మి, సుజాత తదితరులు పాల్గొన్నారు

## సీఎంఆర్ ధాన్యాన్ని అప్పగింత ప్రక్రియను వేగవంతం చేయండి

### - జాయింట్ కలెక్టర్ ఆర్. వెంకటేశ్వర్లు

### - క్రిష్ణగిరి లక్ష్మీనరసింహ. ముమ్మళ్ళపల్లి రైతు ఆగ్రో ఇండస్ట్రీస్. సంకిరెడ్డిపల్లి కొట్టం ఇండస్ట్రీస్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జెసి



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** సీఎంఆర్ ధాన్యం అప్పగింత ప్రక్రియ వేగవంతం చేయాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు మిల్లర్లను ఆదేశించారు. మంగళవారం వనపర్తి మండలం కిష్టగిరి గ్రామంలోని లక్ష్మీ నరసింహ ఇండస్ట్రీస్, కొత్తకోట మండలం మమ్మలపల్లిలోని రైతు ఆగ్రో ఇండస్ట్రీస్, కొత్తకోట మండలం శంకరెడ్డిపల్లి గ్రామంలోని కొత్తం ఇండస్ట్రీస్‌లను అదనపు కలెక్టర్ రెవెన్యూ జి. వెంకటేశ్వర్లు, జిల్లా మేనేజర్ సివిల్ సప్లైస్ సి.ఎస్. జగన్మోహన్, అసిస్టెంట్ మేనేజర్ (సివిల్ సప్లైస్) బాలు నాయక్ తో కలిసి మిల్లులను తనిఖీలు చేశారు. సీఎంఆర్ డెలివరీల ప్రస్తుత స్థితిని పరిశీలించారు. డెలివరీల ప్రక్రియను వేగవంతం చేసేందుకు మిల్లు యజమానులతో మాట్లాడి, డెలివరీలను మరింత వేగవంతం చేయాలని ఆదేశించారు. ధాన్యం నిల్వలు, మిల్లింగ్ సామర్థ్యం, డెలివరీలో ఎదురవుతున్న సమస్యలపై ఆరా తీశారు. నిర్దేశిత సమయం కంటే ముందే సీఎంఆర్ డెలివరీలను పూర్తి చేయాలని, అందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులకు, మిల్లు యజమానులకు సూచించారు. రైతుల నుంచి సేకరించిన ధాన్యాన్ని సకాలంలో మిల్లింగ్ చేసి, పౌర సరఫరాల శాఖకు అందజేయడం ఎంత ముఖ్యమో వివరించారు. ఈ తనిఖీలలో సంబంధితశాఖలఅధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులకు స్కూల్ బ్యాగులు వితరణ



**లింగాల మేజర్ న్యూస్:** ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేస్తూ మౌలిక వసతుల కల్పన కోసం దాతలు ముందుకు రావాలని మండల విద్యాశాఖ అధికారి బషీర్ అహ్మద్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని కేసీ తాండకు చెందిన మొగిలి మల్లేష్ ప్రాథమిక పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులకు స్కూలు బ్యాగులను వితరణ చేశారు. బ్యాగుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎంఈఓ బషీర్ అహ్మద్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచడానికి గ్రామస్తులు సహకారం అవసరమని అన్నారు. స్కూల్ బ్యాగులను ఉచితంగా పంపిణీ చేసినటువంటి మొగిలి మల్లేష్‌ను అభినందించారు. అదేవిధంగా రాయవరం గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను సందర్శించి మధ్యాహ్న భోజనం, పాఠశాలకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని సూచించార. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాఘవేందర్, అపర్ణ, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గురు పూర్ణిమ వేడుకలు నిర్వహిద్దాం




**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** పట్టణంలోని సద్గురు అవధూత నరసింహ స్వామి మఠంలో ఈనెల 10న గురు పూర్ణిమ ఉత్సవాలను ఘనంగా నిర్వహిదామని ఆలయ కమిటి సభ్యులు నిర్ణయించారు. ఈసందర్భంగా మంగళవారం మఠంలో గురు పూర్ణిమ వేడుకలకు సంబందించిన కరపత్రం ఆవిష్కరించారు. 9వ తేది ఉదయం 6గంటలనుండి గురు చరిత్ర పారాయణం 10వ తేది ఉదయం రుద్రా భిషేకం, బిళ్వా ర్చన,గురుపాదుక పూజ, మృత్యుంజయ గురు గాయత్రి మహాయజ్ఞం మధ్యాహ్నం 12గంటలకు పల్లకి సేవా అనంతరం మహా మంగళ హారతి అన్నప్రాసద వితరణ భక్తులు పట్టణ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కాగలరని కోరారు గురు చరిత్ర పారాయణం లో పాల్గొనే భక్తులు 7013687745 నెంబర్ ని సంప్రదించి పేర్లు నమోదు చేసుకో వాలని తెలిపారు

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు ప్రారంభం

### - మంత్రి వాకిటి శ్రీహరికి కృతజ్ఞతలు తెలిపిన లబ్ధిదారులు



**మక్తల్ మేజర్ న్యూస్** మున్సిపాలిటీ పరిధిలో పాడి ,పశుసంవర్ధక, డెయిరీ , క్రీడా, యువజన శాఖామంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి ఆదేశం మేరకు.. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు సోమవారం పెద్ద ఎత్తున మక్తల్ టౌన్ లో ప్రారంభమైనట్లు కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షుడు ఏ రవికుమార్ తెలిపారు. ఇందులో భాగంగా మక్తల్ మున్సిపాలిటీకి 291 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా... సోమవారం వరకు దాదాపుగా అన్ని వార్డులలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు ముగ్గుపోసుకుని సంబంధిత అధికారులు ఆయా అవార్డుల నాయకుల సమక్షంలో ఇళ్ల నిర్మాణాలను ప్రారంభించినట్లు తెలిపారు. గత పదేళ్లుగా తమకు ఎలాంటి ఇంటికి సంబంధించి లబ్ధి చేకూరలేదని. గతంలో కాంగ్రెస్ పార్టీ హయాంలోనే ఇందిరమ్మ ఇండ్లను కేటాయించారని.. తిరిగి తాజాగా సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో పశుసంవర్ధక పాడి క్రీడా యోజన శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి ఆధ్వర్యంలో మక్తల్ నియోజకవర్గ వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఇందిరమ్మ ఇండ్లు మంజూరయ్యాయని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు కేటాయించినందుకు జీవితాంతం తాము కాంగ్రెస్ పార్టీకి రుణపడి ఉంటామని అన్నారు. కార్యక్రమంలో ఆయా అవార్డుల నేతలు లబ్ధిదారులు మున్సిపల్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఆటో డ్రైవర్లకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

### - మున్సిపాలిటీ కేంద్రంలో భారీ ర్యాలీ
### - తహసీల్దార్ కార్యాలయం ముందు నిరసన






**మద్దూర్ మేజర్ న్యూస్:** ఆటో డ్రైవర్ సంక్షేమాన్ని కాపాడేందుకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని,ప్రభుత్వ హామీ మేరకు 12వేలు అర్థిక భృతి ఇవ్వాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో మంగళవారం రోజు మద్దూర్ మున్సిపాలిటీ కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించి, మండల తహాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమానికి తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు అశోక్ అధ్యక్షత వహించగా సిఐటియు జిల్లా కార్యదర్శి బలరాం సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు గోపాల్, రైతుసంఘం జిల్లా కార్యదర్శి అంజిలయ్య గౌడ్ ముఖ్య వక్తలుగా హాజరై ప్రసంగించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి ఉచిత బస్సు పథకం వలన ఆటో డ్రైవర్స్ తీవ్రంగా నష్టపోతున్నారని ఆటో డ్రైవర్స్ కు ప్రభుత్వ హామీ మేరకు సంవత్సరానికి 12 వేల రూపాయల ఆర్థిక భృతి అందివ్వాలని డిమాండ్ చేశారు. పెరుగుతున్న పెట్రోల్, డీజిల్ ధరల వల్ల ఆటోల ద్వారా వచ్చే సంపాదన కుటుంబ పోషణకు సరిపోవడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. పెరుగుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస అవసరాలు తీర్చుకోలేని దుస్థితిలో ఆటో డ్రైవర్స్ ఉన్నారని తెలిపారు. ఆర్టిఓ అధికారుల, పోలీసు అధికారుల వేధింపులు, ప్రైవేటు ఫైనాన్స్ సంస్థల వేధింపులను ఆపాలని ఉన్నారు. ఆటో డ్రైవర్స్‌కు ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఆటో డ్రైవర్లు ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.థర్డ్ పార్టీ ఫైనాన్స్ను ప్రభుత్వమే చెల్లించాలన్నారు. రోజు మొత్తంగా కష్టపడ్డ 500 నుండి 600 వరకు కూడా రావని ఆవేదన వ్యక్తం చేశారు. ఇక ఆరోజు పోలీసుల కంట్లో పడి చలాన్ వేస్తే తీరని నష్టం ఏర్పడుతుందన్నారు. ఆర్టీఓ,పోలిస్ వేధింపులు ఆపాలని కోరారు. ఆటో డ్రైవర్ల ధర్నా కార్యక్రమానికి బిఆర్ఎస్ మండల అధ్యక్షులు గోపాల్, నాయకులు నెల్లి రాములు మద్దతు తెలిపి ప్రసంగించారు. సిఐటియు నాయకులు మహమ్మద్ అలీ, శ్రీనివాస్,డివైఎఫ్ఐ నాయకులు సాధు మద్దత్తుగా మాట్లాడారు.అనంతరం వివిధ డిమాండ్లతో కూడుకున్న వినతిపత్రాన్ని మద్దూరు తాసిల్దార్ మహేష్ కుమార్ గౌడ్ కు అందజేశారు. ఈ ధర్నాలో ఆటో యూనియన్ నాయకులు మసాన్ కనకయ్య సూరి, బస్వరాజ్, శివభాస్కర్, హన్మంతు, ఆరిఫ్ వ్యవసాయకార్మిక సంఘం నాయకులు శివకుమార్, హన్మంతు తదితరులు పాల్గొన్నారు.

# చదువుతో పాటు క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు

### - మక్తల్ తహసిల్దార్ సతీష్ కుమార్



**మక్తల్ మేజర్‌న్యూస్ :** చదువుతో పాటు క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని తహశీల్దార్ సతీష్ కుమార్ అన్నారు. అంతర్జాతీయ ,జాతీయ ఖో ఖో దినోత్సవాన్ని జూన్ 30 పురస్కరించుకొని, తెలంగాణ రాష్ట్ర ఖోఖో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నేతి కృష్ణమూర్తి ఆదేశాల మేరకు మక్తల్ మినీ స్టేడియం గ్రౌండ్ లో తెలంగాణ ఖోఖో అడ్వైజర్ బి.గోపాలం ఆధ్వర్యంలో ఈ నెల 30న జిల్లా స్థాయి ఓపెన్ టు మహిళల, బాలికల ఖోఖో పోటీలలో పాల్గొని, గెలుపొందిన విజేతల బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మక్తల్ తహసిల్దార్ సతీష్ కుమార్ హాజరై విజేతలకు ప్రైజ్ మనీ, మెమొంటో, మెడల్స్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగ విరమణ పొందిన విశ్రాంత పిఈటిబి.గోపాలం సొంత ఖర్చులతో క్రీడాకారులకు, క్రీడలకు ఉచితంగా సేవలు అందిస్తున్నందుకు ఆయనను అభినందిస్తూ, విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని తాహసిల్దార్ సతీష్ కుమార్ తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఖో ఖో అడ్వైజర్ బి.గోపాలం, కాంగ్రెస్ నాయకుడు కోళ్ల వెంకటేష్, పిడి, పిఈటిలు అమ్రేష్, విష్ణువర్ధన్ ,బి.రూప, సౌమ్య, నీలి రాఘవేందర్, రమేష్, మంజుల పాల్గొన్నారు.

# విజయం వ్యక్తిత్వం విద్యతోనే : జిల్లా జడ్జి శ్రీనివాస్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్‌న్యూస్:** నిజమైన విజయం యొక్క గొప్ప రహస్యం, నిజమైన ఆనందం. విద్య అనేది ఒక వ్యక్తి యొక్క వ్యక్తిత్వం అని నారాయణపేట జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీ బోయ శ్రీనివాసులు అన్నారు. జిల్లా న్యాయ సేవా అధికార ప్రధాన న్యాయమూర్తి బోయ శ్రీనివాసులు నారాయణ పేట టౌన్ కిడ్స్ హెూమ్ మాంటి స్సోరి స్కూల్‌ను అకస్మాత్తుగా తనిఖీ చేశారు. ఈ సంద ర్భంగా విద్యార్థులతో మాట్లా డుతూ ప్రతి ఒక్కరూ స్వామి వివేకానంద విద్యార్థుల కోసం అనేక స్ఫూర్తిదాయకమైన ప్రసంగాలు చేశారు, ఆయన బోధనలు విద్యార్థులకు స్ఫూర్తినిస్తూ, వారి వ్యక్తిత్వ వికాసానికి, సమాజానికి ఉపయోగపడేలా ఉండాలని సూచించారు, విద్య వ్యక్తిత్వ వికాసానికి మూలం, విద్యా ర్థుల కోసం స్వామి వివేకా నందపై నమూనా వ్యాసం తెలిపారు నిజమైన విజయం యొక్క గొప్ప రహస్యం, నిజమైన ఆనందం యొక్క రహస్యం ఇది: తిరిగి రాబడి కోరని పురుషుడు లేదా స్త్రీ, పరిపూర్ణ నిస్వార్థ వ్యక్తి, అత్యంతవిజయవంతమవుతాడనీ అన్నారు అందరు ప్రతి ఒక్కరూ బాగా చదువుకొని మంచి మంచి స్థాయిలో ఉండాలి విద్యార్థులకు సూచించారు. విద్యను సమా జానికి సేవ చేయడానికి ఉప యోగించాలని, విద్యార్థులు ధైర్యంగా ఉండాలని, తమ లక్ష్యాలను సాధించడానికి సంకల్పంతో పనిచేయాలని సూచించారు. అనంతరం అల్పాహారం విద్యార్థులకు అందజేశారు. క్షమించడం గొప్పది. శక్తి, ధైర్యం, నమ్మ కం ఆశతో ముందుకు సాగం డి." అని విద్యార్థులతో చెప్పారు.పాఠశాల ప్రిన్సిపాల్ కరెస్పాండ్ వరలక్ష్మి మాట్లాడుతూ ముందుగా న్యాయ మూర్తికి కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థులు అందరూ న్యాయమూర్తి చెప్పిన ప్రతి విలువైన సందేశాలు, మాటలు గుర్తించాలని అన్నారు.

# జూనియర్ కళాశాల విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పంపిణీ



**గోపాలపేట మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు ఇన్చార్జి ప్రిన్సిపాల్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో పాఠ్య పుస్తకాలను పంపిణీ చేశారు అధ్యాపకులు మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థుల కోసం ఎంతో ఖర్చు చేసి సౌకర్యాలు ఏర్పాటు చేస్తుందని విద్యార్థులు మంచిగా చదువుకొని ఉన్నత శిఖరాలకు అందుకోవాలని ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు విద్యార్థులు ప్రతిరోజు కళాశాలకు వచ్చి నాణ్యమైన విద్యను అందిపుచ్చుకో వాలని బంగారు బాటలు వేయాలని సూచించారు. వెంకటేష్ శేషయ్య రాములు శ్రీధర్ నరసింహ అనిల్ సోమయ్య స్వర్ణలత తదితరులున్నారు.

## సమర్థవంతమైన సేవల్లో ఏవో శంకర్ దే ప్రముఖపాత్ర : కలెక్టర్ విజయేందిర బోయి



**పాలమూరు మేజర్‌న్యూస్:** కలెక్టరేట్ పరిధిలో ఉన్న ప్రతిఫైల్‌ను సక్రమంగా నిర్వహించడంతో పాటు సమర్థవంతమైన సేవలందించడంలో అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ గా పని చేసిన పి శంకర్ ప్రముఖ పాత్ర పోషించారని కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశం హాలులో జరిగిన అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ పి శంకర్ పదవి విరమణ ఆత్మీయ సన్మాన కార్యక్రమంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ప్రభుత్వం చేపట్టిన పలుఅభివృద్ధి పథకాల ప్రారంభం, సమీక్ష, రైతు సదస్సు కార్యక్రమాల నిర్వహణలో ప్రజా ప్రతినిధులతో పాటు, ఉన్నతాధికారులు అభినందించారని గుర్తు చేశారు. పలువిధులు నిర్వహించే రెవెన్యూ విభాగంలో భూమి చాలా కీలకమైందని, అనేక సమస్యలు తలెత్తుతుంటా యని, పని ఒత్తిడిని తట్టుకోవడం కత్తి మీద స్వాము లాంటిదన్నారు. నిత్యం వస్తున్న సమస్యలు,మార్పులు సాంకేతికతను, పరిజ్ఞానం పెంచుకొని పని చేయాల్సి ఉంటుందన్నారు. నిజాయితీగా, పారదర్శకంగా జాగ్రత్తగా పనిచేసినప్పుడే పేదలకు ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు. రెవెన్యూ విభాగంలో సేవలందించి పదవి విరమణ పొందుతున్న శంకరును అభినందించి,పదవి విరమణ శుభాకాంక్షలు తెలిపారు. కుటుంబ సభ్యులతో కలిసిమెలిసి, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు.

## విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలు అందుకోవాలి : అదనపు కలెక్టర్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్‌న్యూస్:** విద్యార్థినులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ తెలిపారు. మంగళవారం నారాయణపేట లోని ఎస్సార్ ఫంక్షన్ హాల్ లో విఐపి సంస్థ నాగేంద్ర స్వామి మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో 11 మంది మండల టాపర్స్ కు నగదు బహుమతి దుస్తులు అందజేదారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ గాంగ్వార్ మాట్లాడుతు స్వచ్ఛంద సంస్థలు అందిస్తున్న సహాయ సహకారాలను అంది పుచ్చుకుని బాగా చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని అన్నారు.ఈ ఆర్థిక సహాయం ఐదు సంవత్సరాల పాటు ఆర్థిక సహాయం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డి. ఈ. ఓ. గోవింద్రాజ్ ప్రజా ప్రతినిధులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## దివ్యాంగులు ఫిజియో థెరపీ సేవలను వినియోగించుకోండి

### - మండల విద్యాశాఖాధికారి కృష్ణా రెడ్డి



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని ఎంపీసీపీఎస్ పాఠశాలలో ప్రతి మంగళవారము మరియు ప్రతి గురువారము దివ్యాంగ విద్యార్థులకు డాక్టర్ బి ప్రీతిగౌడ్ ఫిజియో థెరపిస్టు ఫిజియోథెరపీ సేవలను అందిస్తున్నారు. కావున దామరగిద్ద మండలంలోని దివ్యాంగులు సద్వినియోగం చేసుకోగలరని మండల విద్యాధికారి కృష్ణారెడ్డి పేర్కొన్నారు. ఆటిజం, మానసిక వైకల్యం, మరుగుజ్జు, చెవుడు మొదలగు సమస్యలతో బాధపడుతున్న విద్యార్థులకు డాక్టర్ ప్రీతీ గౌడ్ ఫిజియోథెరపీ చికిత్స చేశారు. మంగళవారం ఎంపీసీపీఎస్ దామరగిద్దలోని ఐ ఈ ఆర్ సి కేంద్రం లో జరిగిన ఫిజియోథెరపీ సేవలలో కృష్ణారెడ్డి మరియు ఎంపీసీపీఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు చందు మరియు ఉర్దూ మీడియం లతీఫ్ మరియు డాక్టర్ బి ప్రీతి గౌడ్ మరియు ఐఇఆర్ పి భాగ్యమ్మ మరియు స్పెషల్ ఎడ్యుకేటర్ విజయలక్ష్మి తదితరులు పాల్గొనడం జరిగింది.

# గ్రామీణ వైద్యసేవలో ఆర్ఎంపీలే కీలకం

### - స్థానిక వైద్యమే రోగికి ఆత్మస్థైర్యం



**కోడేరు, మేజర్‌న్యూస్.** గ్రామీణ ప్రాంతాల్లో ఉంటూ ప్రాథమిక వైద్యం అందిస్తూ రోగులకు ధైర్యం కల్పిస్తున్నామని కోడేరు మండలంలోని ఆర్ఎంపీలు తెలుపుతున్నారు. గ్రామీణ ప్రాంతాల నుంచి అత్యవసర పరిస్థితులలో పట్టణాలకు వైద్యం కోసం వెళ్లలేని వారు మొదటగా వారి ఆరోగ్య పరిస్థితిని గ్రామాల్లోని ఆర్ఎంపీల వద్దనే తెలుసుకుంటామని ఆయా గ్రామాల ప్రజలు తెలుపుతున్నారు. గ్రామాల్లో సీజనల్ కాలంలో వచ్చే అనేక రకాల వ్యాధులతో పాటు మలేరియా, టైఫాయిడ్ వంటి కారణంగా అనారోగ్యాలకు గురైన సమయంలో ఆర్ఎంపీలు అందించే వైద్యం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఆయా గ్రామాల ప్రజలు అభిప్రాయపడు తున్నారు. పట్టణ ప్రాంతాలకు వైద్యం కోసం వెళ్లాలంటే ముందు గ్రామాల్లోని ఆర్ఎంపి వైద్యులతో చూయించుకోవాలని లేదంటే పోలేని పరిస్థితి ఎదురవుతుందని, అందుకే గ్రామాల్లో అత్యవసరంగా ఆర్ఎంపీ వైద్యులు ఉండడం ఎంతో ఉపయోగకరమని ప్రజలు కోరుతున్నారు. కొన్ని గ్రామాలలో ఆరోగ్య కేంద్రంకు సంబంధించి సబ్‌సెంటర్లు ఉన్నప్పటికీ డ్యూటీ సమయంలోనే వస్తారని, అదే ఆర్ఎంపీలు అయితే అలాకాకుండా ఇక్కడే స్థానికంగా ఉంటూ ప్రజలకు నిరంతరం వైద్యం అందిస్తున్నారని ప్రజలు పేర్కొంటున్నారు. అలాగే రైతులు వ్యవసాయ సమయాలలో విద్యుత్ షాక్ కు గురైన సందర్భాలలో మరియు పనులు చేసుకుంటున్న సమయంలో తేళ్లు, పాములు వంటి విష సర్పాల కాటుకు గురైన సమయంలో అత్యవసర వైద్య సేవలు అందిస్తూ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటున్నామని గ్రామీణ వైద్యులు వివరిస్తున్నారు. అదేవిధంగా ప్రభుత్వం కూడా ఆర్ఎంపి వైద్యులను గుర్తించి వారికి ప్రోత్సాహకరంగా ఉండాలని ఆయా గ్రామాల ప్రజలు, ఆర్ఎంపీలు కోరుతున్నారు.

### స్థానిక వైద్యమే రోగికి ఆత్మస్థైర్యం



***ఆర్. శ్రీనివాస్ రెడ్డి, కోడేరు. ఆర్.ఎం.పి, పిఎంపిల అసోసియేషన్, కోడేరు మండల అధ్యక్షులు***

గత 35 ఏళ్లుగా కోడేరు గ్రామంలో ఆర్.ఎం.పి గా ప్రాథమిక వైద్య సేవలు అందిస్తున్నాను సాధ్యమైనంత వరకు రోగికి వైద్య సేవలు అందించి బాగు చేయాలని ప్రయత్నిస్తాను. వ్యాధి తీవ్రతను బట్టి ఇక్కడ తగ్గదని వేరే పెద్ద ఆసుపత్రికి వెళ్ళమని సలహాలు ఇస్తాను. గ్రామంలోని ముసలివారు, నడవలేని పరిస్థితిలో ఉన్నవారు ఉంటే పిలిపిస్తే ఇంటికి వెళ్లి వైద్యం అందిస్తాను. అర్ధరాత్రి సమయాల్లో కూడా ఫోన్ చేస్తే వెళ్లి చూసొస్తాను. గతంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఆర్ఎంపీలను గుర్తించారు. శిక్షణ ఇచ్చి సర్టిఫికెట్లు, ట్రైనింగ్ ఇచ్చారు. ప్రస్తుత ప్రభుత్వం ఆర్ఎంపీలను గుర్తించి వారి సేవలను గమనించాలి.

### ప్రభుత్వం ఆర్ఎంపీలకు అండగా నిలవాలి

***చంద్రయ్య, పసుపుల, ఆర్ఎంపీ, పిఎంపి ల అసోసియేషన్, కోడేరు మండల ఉపాధ్యక్షులు.***



గ్రామాల్లో ఆర్ఎంపీలుగా వైద్య సేవలు అందించడం మంచిగానే ఉంది. కానీ పట్టణాల్లో కొందరు తమ పరిధికి మించి డబ్బులు రావాలని ఆలోచిస్తారేమో అది ఎవరికి మంచిది కాదు. మాలాంటి గ్రామీణ ప్రాంతాల వారిపై ఆ ప్రభావం పడుతుంది. అందరూ తెలిసిన వారి వస్తుంటారు ఇచ్చినంత తీసుకోవాల్సిందే. రోగులు ఆరోగ్యం బాగుపడాలి తర్వాత మెరుగైన వైద్యం కోసం వెళ్లమని సూచిస్తాను. ప్రభుత్వం ప్రాథమిక ఆర్ఎంపీలను గుర్తించాలి. మాకు అండగా ఉంటే మరింత మెరుగైన వైద్య సేవలు అందిస్తాం.

### ప్రభుత్వం ఆర్ఎంపీలను గుర్తిస్తే చాలు

***మధు యాదవ్, జనుంపల్లి, ఆర్ఎంపీ అండ్ పిఎంపి అసోసియేషన్ కోడేరు మండల జనరల్ సెక్రటరీ.***



ప్రభుత్వం మమ్ములను ఆర్ఎంపీగా గుర్తిస్తే చాలు మాకు ఉద్యోగాలు ఇయ్యమని ,ఉపాధి చూపమని అడగడం లేదు. మేము చేసే పనిని గుర్తించి సహకరిస్తే చాలు గ్రామీణ ప్రాంతాల్లో ఆర్ఎంపీలకు పెద్దగా ఏమీ లాభాలు ఉండవు. పట్టణాల్లో కొందరు తప్పులు చేసేవారు ఉంటారు. వారు చేసుకునే దానికి వారే బాధ్యులవుతారు. మన క్లినిక్ మనం అలా ఉండకూడదు అనుకుంటాం. అనారోగ్యంతో వచ్చిన వారికి సాధ్యమైనంత మేరకు మందులు ఇవ్వడం లేదా వేరే ఆసుపత్రికి పొమ్మని సలహాలు ఇవ్వడం చేస్తాను.

### నిరంతరం రోగులకు అందుబాటులో ఉంటున్నాం

***- చంద్రశేఖర్, సింగాయిపల్లి***

నిరంతరం గ్రామాల్లో రోగులకు అందుబాటులో ఉంటూ ఎల్లప్పుడు వైద్య సేవలు అందిస్తున్నాను. ఎప్పుడు ముసలి వాళ్లు,అనారోగ్య పరిస్థితులు కలిగిన వాళ్ళు మా క్లినిక్‌కు వస్తుంటారు. రోగులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ సహాయం అందిస్తూ ఉంటున్నాను.

## ఏఓ శంకర్‌కు ఘనసన్మానం





**పాలమూరు మేజర్‌న్యూస్:** మహబూబ్‌నగర్ కలెక్టరేట్ పరిపాలన అధికారిగా పని చేస్తూ గత నెల 30న పదవీ విరమణ పొందిన పీ. శంకర్ ను జిల్లా కలెక్టర్ విజయెందిర బోయి, అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, మోహన్ రావు, డీఎస్ఓ శ్రీనివాస్, రెవెన్యూ ఉద్యోగుల సంఘం, ఉద్యోగ ప్రజా సంఘాల ప్రతినిధులు వివిధవిభాగల అధికారులు పుష్ప గుచ్చాలు అందించి, పూల మాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. మంగళవారం కలెక్టరెట్ సమావేశం హాలులో ఏర్పాటు చేసిన శంకర్ పదవీ విరమణలో పలువురు పాల్గొని ఏఓగా శంకర్ అందించిన క్రమశిక్షణ, సమయ పాలన, స్ఫూర్తి వంతమైన సేవలను కొనియాడారు. పదవీ విరమణ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కలెక్టరేట్ వివిధ శాఖల ఉద్యోగులు, శంకర్ సతీమణి జ్యోతి, కుటుంబసభ్యులు, బందువులు మిత్రులు పాల్గొన్నారు.

## మెడిసిన్ విద్యార్థికి ఉప్పల ట్రస్టు చేయుత

**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి మున్సిపాలిటీకి చెందిన మెడిసిన్ విద్యార్థిని నందికి ఎంబిబిఎస్ నీట్ లాంగ్ టర్మ్ కోచింగ్‌కి ఆర్థిక ఇబ్బందులు ఉన్నాయని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, తెలంగాణ మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ దృష్టికి తీసుకెళ్ళగా లాంగ్ టర్న్ కోచింగ్ కోసం నందిని చదువుకు ఉప్పల వెంకటేష్ 20 వేల రూపాయలు ఆర్థిక సాయంను అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఉప్పల అఖిల్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొమ్ము శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.



# ఇల్లు లేని వారికి కాదు ఉన్నవారికే ఇల్లు అర్హులకు దక్కని ఇందిరమ్మ ఇల్లు

**- బిఆర్ఎస్ పార్టీ మల్దకల్ మండలం అధ్యక్షులు డి శేఖర్ నాయుడు**



**మల్దకల్ మేజర్ న్యూస్:** ఇల్లు లేని వారికి ఇల్లు అందించాలని బిఆర్ఎస్ పార్టీ జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల అధ్యక్షులు డి. శేఖర్ నాయుడు సోమవారం ఓ ప్రకటన ద్వారా తెలిపారు. రూపొందించిన ఇందిరమ్మ ఇళ్ల పథకం ఇప్పుడు ఎవరికీ చేరిందన్నదే పెద్ద ప్రశ్నగా మారిందని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేదలైన అర్హులను అనగదొక్కి కాంగ్రెసోళ్ళకే ఇళ్లను మంజూరు చేశారన్నారు. ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్న నిరుపేదలు తమ సొంతింటి కల చెదిరిపోవడంతో గుండె పగిలి రోధిస్తున్నారు. కటిక పేదరికంలో ఉన్న తమను కాంగ్రెస్ ప్రభుత్వం నమ్మించి గొంతు కోసిందంటూ ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలో అన్ని గ్రామ పంచాయతీల గాను 480 మందికి ఇందిరమ్మ ఇల్లు మంజూరయ్యాయని తెలిపారు. ఇందులో నిజమైన నిరుపేదలు లేరని కాంగ్రెస్ వాళ్లకే 90% ఇల్లు మంజూరు చేశారన్నారు. ఇల్లు లేని వాడికి ఇల్లు రావాలనే నిబంధనను తుంగలో తొక్కారు. అర్హులైన వారికి పక్క పెట్టి. ఇప్పటికే ఇల్లు ఉన్నవారికి పత్రాలు ఇవ్వడం దారుణం. ఇది కాంగ్రెస్ ప్రభుత్వం అస్సలు మొహాన్ని ప్రజలకు చుప్పిస్తోంది, అని ఆరోపించారు. పథకాల పేరుతో ప్రజలను మభ్యపెట్టి పార్టీ అనుకూలకు ప్రాధాన్యత ఇస్తున్నారని మండిపడ్డారు. దీనిపై తక్షణమే సమీక్షించి అన్యాయంగా వెల్లుతండిన అర్హులకు ఇల్లు మంజూరు చేయాలని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు డి శేఖర్ నాయుడు డిమాండ్ చేశారు.

## వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా డాక్టర్స్ డే వేడుకలు




**జడ్చర్ల అర్బన్, మేజర్‌న్యూస్:** దేవుడు ప్రాణం పోస్తే ఆ ప్రాణాన్ని కాపాడే మరోదేవు డే డాక్టర్లు అని వాసవి క్లబ్ అధ్యక్షుడు చిత్తనూరి రామకృష్ణ అన్నారు. మంగళవారం డాక్టర్స్ డే సందర్భంగా పట్టలేని పలువురు డాక్టర్లను వాసవి క్లబ్ ఆధ్వర్యంలో సన్మానించారు. పట్టణంలోని డాక్టర్లు స్వామి రెడ్డి, నరేందర్, విజయలక్ష్మి, పుల్లయ్య, శ్రీజ, మధుసూదన్ రెడ్డి, రాజు, అంకిత్, అక్షయ్ తదితర డాక్టర్లను శాలువా, మోమెంటోలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి దేవరాజు, ఆనంద్ రాజ్, లట్టుపల్లి శేఖర్, కండే కృష్ణ, జిపి ప్రవీణ్, జయప్రకాష్, ఆగిరి వీరేశం, ఆగీరు లక్ష్మయ్య, కూన నరేష్ చిగుళ్లపల్లి రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్టంలో ప్రభుత్వ పథకాలపై ప్రజలలో నమ్మకం పోయింది

**- బిఆర్ఎస్ నాయకులు**



**రేవల్లి మేజర్ న్యూస్ :** చెన్నారం గ్రామంలో మంగళవారం బిఆర్ఎస్ గ్రామ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. దినికి పార్టీ ముఖ్య నాయకులు హాజరై కార్యకర్తల నుద్దేశించి మాట్లాడుతూ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ అధికారం చెజికించుకో డానికి అమలు చేయడం వీలు కానీ 6 గ్యారెంటిలు అనే హామీలు ఇచ్చి, అధికారం చేతికొచ్చాక వాటిని అమలు చేయకుండా ఆ హామీలను గాలికి వదిలేసింది. ప్రతిపక్షంపై పడి లేని పోని అసత్య ఆరోపణలు చేస్తూ సమస్యలను దారి మళ్లించే కార్యక్రమాలు చేస్తూ కాలం నిలదీస్తున్నారు. గ్రామంలో జిరో కరెంట్ బిల్లు, రుణమాఫీ కానీ లబ్ధిదారుల సంఖ్య చాలా ఉన్నదాని, ఏ పథకం వచ్చిన ఒక కోత్త సంస్కృతికి తెర లేపి అది కాంగ్రెస్ పార్టీ వారికే తప్ప ప్రజలకు కాదు అన్న చందంగా రాజకీయాలను దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారు. దీనిపై గ్రామ ప్రజలకు బిఆర్ఎస్ నాయకులు వివరించాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రమేష్ యాదవ్, శంకర్ నాయక్, నర్సింహారెడ్డి మాజీ యంపిటిసిలు రాజురెడ్డి, సుల్తాన్ మండల ముఖ్య నాయకులు హనుమంతు యాదవ్, శంకర్ రెడ్డి, తిరుపతిరెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డిమహ్మద్, అబ్దుల్లా, సత్తార్, ధర్మ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి

**- నాలుగు లేబర్ కోడ్లను రద్దుచేసి కార్మిక చట్టాలను పునరుద్ధరించాలి**

**- సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి శంకర్ నాయక్**



**లింగాల, మేజర్ న్యూస్:** దశాబ్ద కాలంగా కార్మిక వర్గం అనేక త్యాగాలు పోరాటాలతో సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్ గా తీసుకొచ్చి వాటి అమలుకు కేంద్రంలోని బిజెపి సర్కారు తీవ్రంగా ప్రయత్నిస్తుందని వాటికి వ్యతిరేకంగా జరిగే జూలై 9న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను కార్మికులు జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి శంకర్ నాయక్ కార్మికులను కోరారు. మంగళవారం లింగాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యధికారి డాక్టర్ ప్రశాంత్ కు, అంబటిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యధికారి డాక్టర్ జయచంద్ర లకు ఆశ వర్కర్ల యూనియన్ సిఐటి సంఘం ఆధ్వర్యంలో సమ్మె నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నూతనంగా తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్లలను వెంటనే రద్దు చేయాలి 29 కార్మిక చట్టాలను పునరుద్ధరించాలని ఆశ వర్కర్ను కార్మిక చట్టాల పరిధిలోకి తేవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆన్లైన్ పని కోసం మంచి నాణ్యమైన ట్యాబులు డేటా ప్యాక్ నెట్వర్క్ ఇవ్వటంతో పాటు సరైన శిక్షణను అందించాలని కోరారు. ఈనెల తొమ్మిదో తేదీన జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను ఆశా వర్కర్లు అత్యధిక సంఖ్యలో పాల్గొని అచ్చంపేట పట్టణంలో జరిగే సభ ర్యాలీలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్ యూనియన్ నాయకురాలు హరిత, ఇందిరమ్మ, శోభ, గీత, అలివేల, జయలక్ష్మి, భాగ్యలక్ష్మి తదితరులు ఉన్నారు.

## జులై 9 సమ్మెను విజయవంతం చేద్దాం



**మాగనూరు మేజర్‌న్యూస్:** కార్మికులను కట్టు బానిసత్వంలోకి నెట్టే నాలుగు కార్మిక కోడ్లను రద్దు చేయాలని, కార్మికులు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని, ప్రైవేటీకరణ ఆపాలని కోరుతూ దేశవ్యాప్తంగా జులై 9న జరుగు సార్వత్రిక సమ్మెలో ఆశా కార్యకర్తలు పాల్గొంటున్నట్లు మండల వైద్యాధికారి అప్రోచ్ గ్రామపంచాయతీ వర్కర్లు సమ్మెలో పాల్గొంటారని ఎంపీడీవో శ్రీనివాసులు మంగళవారంరోజు సమ్మె నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పుంజనూర్ ఆంజనేయులు మాట్లాడారు. జులై 9న జిల్లా వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాల్లో నిరసన ప్రదర్శనలో ఆశా కార్యకర్తలు గ్రామపంచాయతీ కార్మికులు పాల్గొనాలని పిలుపునిచ్చారు దశబ్ద కాలంగా కార్మిక వర్గం అనేక త్యాగాలు పోరాటాలతో సాధించుకున్న 44 కార్మిక చట్టాలలోని 29 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడులుగా తీసుకొచ్చి వాటి అమలుకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తీవ్రంగా ప్రయత్నిస్తున్నది ఈ కోడ్స్ అమలు జరుగుతే ఉద్యోగ భద్రత ఉపాధి కోల్పోవడమే కాకుండా సంఘం పెట్టుకునే హక్కు గాని సమ్మె చేసే హక్కు గాని కోల్పోతారు అందువల్ల చెట్ట వ్యతిరేకమైన నాలుగు లేబర్ కోడ్ల అమలును తక్షణమే రద్దు చేయాలని స్థానిక సంస్థలకు నిధులు కేటాయించాలని కనీస వేతనం 26 వేల రూపాయలు అమలు చేయాలని ఉద్యోగ భద్రత 8 గంటల పని దినాన్ని అమలు చేయాలి అన్ని పిహెచ్సిలో ఆశలకు విశ్రాంతి గదులు ఏర్పాటు చేయాలి నిత్యవసర వస్తువుల ధరలు నియంత్రించాలి తదితర డిమాండ్లతో కూడిన సమ్మె నోటీసులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్స్ యూనియన్ నాయకురాలు శాంతమ్మ, పార్వతమ్మ, అనురాధ, అంజమ్మ, బంగారమ్మ, పద్మ, కృష్ణవేణి, శోభ, సుమిత్ర, పారిజాత, అంజమ్మ, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకులు అశోక్, నాగేష్ బాబు, యూనియన్ నాయకులు కే నర్సింలు పుంజనూర్ మహాదేవ్ పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యలపై నిరంతర పోరాటం

**- టియుడబ్ల్యూజేఐయు రాష్ట్ర కార్యదర్శి గుండ్రాతి మధు గౌడ్**



**కోడేరు, మేజర్ న్యూస్ :** జర్నలిస్టు సమస్యలపై నిరంతరం పోరాటం చేసి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని రాష్ట్ర కార్యదర్శి గుండ్రాది మధు గౌడ్ అన్నారు కొల్లాపూర్ లో టి యు డబ్ల్యూ జే ఐ జే యు తాలూకా సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. జర్నలిస్టు సమస్యలు ఇండ్ల స్థలాలు హెల్త్ కార్డులు వంటి సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తూ సమస్య పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. కొల్లాపూర్ నియోజక వర్గ జర్నలిస్టుల సమస్యను మంత్రి జూపల్లి కృష్ణారావు దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారమయ్యేలా త్వరలోనే ప్రణాళిక సిద్ధం చేసి ముందుకు సాగుతామన్నారు. ప్రతి జర్నలిస్టుకు ఇండ్లు ఇండ్ల స్థలాలు వచ్చే విధంగా టి యు డబ్ల్యూ జే ఐ జి యు ఆధ్వర్యంలో కృషి చేస్తామని ఆయన అన్నారు అలాగే ప్రతి జర్నలిస్టుకు హెల్త్ కార్డు ఉండే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకునేందుకు కచ్చితంగా కృషి చేస్తామన్నారు. ప్రభుత్వం జర్నలిస్టుల అక్రిడిటేషన్ విషయంలో సత్వరమే నిర్ణయం తీసుకుని సానుకూలంగా స్పందించి ప్రతి జర్నలిస్టుకు అక్రియేటేషన్ కార్డు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. అదేవిధంగా ఇండ్ల స్థలాల విషయంలో ఎవరూ కూడా అధైర్య పడవద్దని అర్హత కలిగిన జర్నలిస్టులను గుర్తించి త్వరలోనే మంత్రి సమక్షంలో జర్నలిస్టులతో సమావేశం ఏర్పాటు చేస్తామన్నారు. కొల్లాపూర్ నియోజకవర్గంలోని అన్ని మండలాల అర్హత కలిగిన విలేకరులకు కచ్చితంగా ఇండ్లు ఇండ్ల స్థలాలు వచ్చే విధంగా టియుడబ్ల్యూజేఐజేయు ఆధ్వర్యంలో కృషిచేసి ప్రతి ఒక్కరికి న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు అందుకు ప్రతి విలేకరి సహకరించి టియుడబ్ల్యూజే ఐజేయు తలపెట్టిన ప్రతి కార్యక్రమాన్ని అందరి సహకారంతో ముందుకు తీసుకెళ్ళేలా ప్రతిఒక్కరు కృషిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. జర్నలిస్టులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రభుత్వం గుర్తించేలా టియుడబ్ల్యూజేఐజేయు ఆధ్వర్యంలో ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తామన్నారు. జర్నలిస్టుల సమస్యలు పరిష్కారమయ్యే వరకు టి యు డబ్ల్యూజేఐజేయు ఆధ్వర్యంలో ప్రతి జర్నలిస్టుకు న్యాయం జరిగేలా కృషి చేస్తామన్నారు ఈనెల 8న నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో జరిగే మహాసభలను జయప్రదం చేసేందుకు నియోజకవర్గ నుండి పెద్ద ఎత్తున జర్నలిస్టులు హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కర్ణయ్య రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు శ్యాంసుందర్ రాష్ట్ర హౌసింగ్ కమిటీ సభ్యులు రామ్ రెడ్డి తాలూకా అధ్యక్షుడు రాజేందర్ గౌడ్ కార్యదర్శి వెంకటస్వామి పట్టాభి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలి



**గండీడ్ మేజర్ న్యూస్:** విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని గండీడ్ మండల తహసిల్దార్ మల్లికార్జున్ రావు అన్నారు. మంగళవారం సల్కార్ పేట్ ప్రభుత్వ పాఠశాలను సందర్శించి మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని అందించాలని, ఎక్కడ ఫిర్యాదులు రాకుండా మండల ఎంఈఓ పర్యవేక్షణ చేయాలని సూచించారు. విద్యార్థులు ఇష్టంతో చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ జనార్ధన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఇన్చార్జి మండల వ్యవసాయ అధికారిగా కే కృష్ణయ్య



**వంగూరు మేజర్ న్యూస్ :** మండల ఇన్చార్జ్ వ్యవసాయ అధికారిగా కే కృష్ణయ్య మంగళవారం బాధ్యతలు చేపట్టారు. ఆయన ప్రస్తుతం అచ్చంపేట రెగ్యులర్ మండల వ్యవసాయ అధికారిగా విధులను నిర్వర్తిస్తున్నారు. మండల వ్యవసాయ అధికారినిగా విధులు నిర్వర్తిస్తున్న ప్రియదర్శిని సుదీర్ఘ సెలవు పై వెళ్లడంతో కే కృష్ణయ్యను ఇన్చార్జి మండల వ్యవసాయ అధికారిగా నియమించినట్లు తెలిపారు.

## నూతన ఎస్సైకి సన్మానం



**కోడేరు, మేజర్‌న్యూస్ :** కోడేరు మండల కేంద్రానికి నూతనంగా వచ్చిన ఎస్సై జగదీశ్వర్ ను తీగలపల్లి గ్రామం బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు కన్నా రెడ్డి భాస్కర్ రెడ్డి మరియు మాజీ ఉప సర్పంచ్ ఆంజనేయులు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తీగలపల్లి గ్రామ బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి



**ఉప్పునుంతల మేజర్ న్యూస్ :** ఈ నెల 9న జరిగే దేశవ్యాప్తంగా జరిగే సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని మండలంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో మండల వైద్యాధికారిణి డాక్టర్ స్వప్న గారికి తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ మరియు సిఐటియు ఆధ్వర్యంలో సమ్మె నోటీస్ అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి చింతల నాగరాజు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలి. ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని, కనీస వేతనాలు పెంచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్లు అనూష, గెలువమ్మ, లక్ష్మి, హేమలత, నర్మదా, సిఐటియు నాయకులు సైదులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రెండు లక్షల రుణమాఫీ వెంటనే అమలు చేయాలి

### - ఏఓకి వినతి పత్రం అందజేత



**దామరగిద్ద మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలోని రైతులందరికీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు రైతులకు రెండు లక్షల రుణమాఫీ వెంటనే అమలు చేయాలని రైతులందరూ రైతు వేదికలో అగ్రికల్చర్ ఆఫీసర్ మణిచందర్ కి వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు జోషి మాట్లాడుతూ రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేయాలని కోరారు. ఇప్పటికే కొంతమందికి రైతులకు వచ్చిన ఇంకా చాలామందికి పూర్తిగా రుణమాఫీ జరగలేదని రుణమాఫీ కానీ రైతులకు వెంటనే రుణమాఫీ చేయాలని అన్నారు. 2 లక్షల పైగా ఉన్న వాళ్లకు కూడా రెండు లక్షల వరకు రుణమాఫీ చేసి మిగిలినవి రైతులను కట్టమని చెప్తే వారు కట్టుకోవడానికి సిద్ధంగా ఉన్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రైతులు రాధాకృష్ణ ,మాణిక్యప్ప గౌడ్, బోయిని రాములు, వీరన్న, హనుమంతు తదితర రైతులు పాల్గొన్నారు

## ఘనంగా జాతీయ వైద్యుల దినోత్సవం.




**కల్వకుర్తి మేజర్ న్యూస్:** పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో జాతీయ వైద్యుల దినోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆస్పత్రి సిబ్బంది అందరూ కలిసి వైద్యులకు శు భాకాంక్షలు తెలిపి కేక్ కట్ చేయించి శాలువలతో సత్కరించారు, కార్యక్రమంలో ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ శివరాం, వైద్యులు యశోద, వసంతా దేవి, విజయ్, పాండురంగ, ఉదయ్, స్వప్న, నర్సింగ్ సూపర్డెంట్ శిరోమణి, సీనియర్ ఫార్మసిస్ట్ మైకేల్ మనోహర్, సీనియర్ నర్సింగ్ ఆఫీసర్స్, ల్యాబ్ జూనియర్, అనలిస్ట్ భారతి, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## మక్తల్‌లో ఫింగర్ ప్రింట్ డివైస్‌తో ఆకస్మిక తనిఖీలు



**మక్తల్ మేజర్‌న్యూస్:** జిల్లా యస్‌పి యోగేష్ గౌతమ్ ఐపి యస్ ఆదేశాల మేరకు పట్టణ కేంద్రంలోని బస్టాండ్, బ్యాంకుల వద్ద రద్దీ గల ప్రధాన చౌరస్తాల్లో దొంగతనాలు నిర్మూలించడానికి ముందస్తు భద్రత చర్యల్లో భాగంగా పూర్తిస్థాయిలో నిఘాఉంచి, ఫింగర్ ప్రింట్ డివైస్ తో ఆకస్మిక తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని యస్.ఐ వై. భాగ్యలక్ష్మిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా యస్ ఐ వై. భాగ్యలక్ష్మిరెడ్డి మాట్లాడుతూ... బస్టాండ్, బ్యాంక్‌ల వద్ద అనుమానిత వ్యక్తులను ఫింగర్ ప్రింట్స్ డివైస్ తో ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించడం జరిగిందని, బస్టాండ్‌లో ప్రయాణికుల మాటున కొంతమంది వ్యక్తులు రద్దీగా ఉన్న సమయంలో దొంగతనాలకు పాల్పడుతున్నారని అలాంటి వాటికి చెక్ పెట్టడానికి ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. బస్సుల్లో ప్రయాణించేటప్పుడు దొంగతనాల పట్ల అప్రమత్తంగా ఉండాలని బస్టాండ్ లో ప్రయాణికులు బస్సు ఎక్కి దిగే సమయంలో జాగ్రత్తలు పాటించాలని తమ విలువైన బంగారు వస్తువులను, బ్యాగులను, పర్సులను జాగ్రత్తగా ఉంచుకోవాలని కోరారు. అపరిచిత వ్యక్తులు ఏమైనా తినుబండరాలిస్తే తీసుకోరాదని ప్రయాణికులకు సూచించారు. అలాగే బ్యాంకుల వద్ద పెద్ద మొత్తంలో డబ్బులు డ్రా చేసుకోవడానికి అమౌంట్ డిపాజిట్ చేయడానికి వచ్చేవారు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని బ్యాంకుల వద్ద దొంగలు మాట వేసి వెంట ఫాలో అయి దొంగతనాలకు పాల్పడుతున్నారని అలాంటి వారి పట్ల జాగ్రత్తలు పాటించాలని యస్ఐ కోరారు. ఈ తనిఖీల్లో మక్తల్ పోలీసులు మహేష్ పాల్గొన్నారు.

## ఆర్టీసీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

### టీఎంయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అశ్వద్ధామరెడ్డి



**పాలమూరు మేజర్‌న్యూస్:** ఆర్టీసీ ఉద్యోగులు తీవ్ర పనివారం ఎదుర్కొంటున్నారని, దిన గండంగా ఉద్యోగాలు చేస్తున్నారని, ప్రభుత్వం వెంటనే ఆర్టీసీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ మజ్దూర్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అశ్వద్ధామరెడ్డి డిమాండ్ చేశారు. మంగళ వారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రం లోని వీ వీ కన్వెన్షన్ హాల్లో జరిగిన ఆర్టిసి ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రశాంగించారు. కార్మికులపై అధికారుల వేధింపులు పెరిగాయని, ఉద్యోగులకు చెల్లించాల్సిన బకాయిలు పేరుకుపోయాయని,2021- 2025 పిఆర్సీలు పెండింగ్లో ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఆర్టీ సీ కార్మికుల సమస్యల పరిష్కారం చేయకుంటే సమ్మె అనివార్యమని హెచ్చరించారు. కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు శంకర్,జిల్లా ప్రచార కార్యదర్శి భాను ప్రకాష్ రెడ్డి, రాజేశ్వర్, రాజు, సురేష్, వసంత రెడ్డి, సంజీవరెడ్డి, శేఖర్, రమేష్ చారి, కార్మికులు పాల్గొన్నారు

## అందుబాటులో నాణ్యమైన వరి విత్తనాలు

### సింగల్ విండో చైర్మన్ తిమ్మారెడ్డి



**మల్దకల్ మేజర్ న్యూస్:** మండలంలోని రైతులకు నాణ్యమైన వరి విత్తనాలు అందుబాటులో ఉన్నాయని సీఈవో కిరణ్ తెలిపారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో మంగళవారం సింగల్ విండో చైర్మన్ తిమ్మారెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణా సీడ్స్ వరి విత్తనాలు అందుబాటులో ఉన్నాయని 25 కేజీ ల బస్తా రూ.1075 అని చెప్పారు. ప్రైవేటు మార్కెట్ లో కొనుగోలు చేసి కంటే వ్యవసాయ సహకార సంఘం లో ప్రభుత్వం ఏర్పాటు చేసిన కల్తి రహిత విత్తనాలనే కొనుగోలు చేయాలని విజ్ఞప్తి చేశారు. దీని ద్వారా అధిక దిగుబడులు సాధించవచ్చు అన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన విత్తనాలను కొనుగోలు చేసి రైతులు అధిక దిగుబడులు సాధించాలన్నారు.

## సిజిఆర్ ఆధ్వర్యంలో బేస్ లైన్ సర్వే



**కృష్ణ మేజర్ న్యూస్ :** మండలంలోని ముడుమాల్,కున్సి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ (సిజిఆర్) ఆధ్వర్యంలో మంగళవారం పర్యావరణ సమతుల్యతపై విద్యార్థులకు అవగాహన కల్పించి పాఠశాల స్థాయిలో వైఎల్పి బేస్ లైన్ సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా సిజిఆర్ జిల్లా కోఆర్డినేటర్స్ బాలాంజనేయులు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి భాధ్యత అన్నారు. పాఠశాల పరిధిలో మొక్కల పెంపకం, కిచెన్ గార్డెన్, ఇంకుడు గుంతలు, నో ప్లాస్టిక్ జోన్, ఔషధ మొక్కల తోట, తరిగిపోయి ఇంధనాలపై అవగాహన కల్పించినట్లు పేర్కొన్నారు. అనంతరం పర్యావరణ క్లబ్బుల పేరుతో యంగ్ ఎర్త్ లీడర్స్ ను నియమించిన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జగన్, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి చెక్కు అందజేత

### బ్రాంచ్ మేనేజర్ సంజీవ మూర్తి



**గద్వాల ప్రతినిధి మేజర్ న్యూస్:** జిల్లా గట్టు మండల కేంద్రంలోని బల్గేర్ గ్రామానికి చెందిన ముద్దమ్మ అనారోగ్యంతో మృతిచెందగా బాధిత కుటుంబానికి 5 లక్షల చెక్కు అందజేశారు. ఎస్బిఐ లైఫ్ ఇన్సూరెన్స్ లో గతంలో 2024 లో హెల్త్ బిల్డర్ అనే పాలసీ చేయడం జరిగింది ఆ పాలసీ ప్రీమియం 49,900 ప్రీమియం చెల్లించి ఇన్వెస్ట్ చేశారు. ఇటీవల అనారోగ్యంతో ముద్దమ్మ మృతి చెందగా 5 లక్షల బీమా పరిహారం మంజూరు అయింది. బాధిత కుటుంబానికి రామకృష్ణ తండ్రి బత్తలయ్య కి యూనిట్ మేనేజర్ తిరుమలేష్ లైఫ్ మిత్ర శంకర్ ఆధ్వర్యంలో బ్రాంచ్ మేనేజర్ సంజీవ మూర్తి చెక్కు అందించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు ఎస్బిఐ లైఫ్ కు గ్రామ పెద్దలు అభినందనలు తెలిపారు.

## ఎల్.ఐ.సి ప్రగతిలో "ఏఐఐఈఏ" పాత్ర శ్లాఘనీయం.

### సిఐటియు జిల్లా అధ్యక్షులు బి. ఆంజనేయులు.



**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** భారతీయ జీవిత బీమా ప్రభుత్వరంగ సంస్థ ఎల్ ఐ సి ఉద్యోగుల సంఘం "ఏఐఐఈఏ" ఆవిర్భావ దినోత్సవాన్ని కల్వకుర్తి శాఖ అధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. 1%ర్% జూలై 1951న ఏర్పడిన 75వ సంబురాలను ప్లాటినం జూబ్లీ ఉత్సవాలుగా నిర్వహించారు. ఎల్ ఐ సి ప్రగతిలో ఏఐఐఈఏ కీలకమైన పాత్ర పోషిస్తుందని సిఐటీయు జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు అన్నారు. ప్లాటినం జూబ్లీ ఉత్సవాలలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. అగ్రపథంలో నడుస్తూ గ్రామీణ ప్రాంతాల ప్రజలకు తమ సేవలను అందిస్తుందన్నారు. దీనికి సంబందించిన లోగోను స్థానిక బ్రాంచ్ మేనేజర్ భాస్కర్ రెడ్డి ఆవిష్కరించారు. యూనియన్ అధ్యక్షులు హుశేన్ పాషా జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఏడియం చంద్ర శేఖర్,ఏబియం రాజాబాబు ఆఫీసర్లు వినయ్ మాధవి రైతు సంఘం నాయకులు బాల్ రెడ్డి, వివిధ సంఘాల నాయకులు లియాఫీ, రాంగోపాల్ రెడ్డి, శ్రీనయ్య, అల్వాల్ రెడ్డి, యూనియన్ నాయకులు లక్ష్మణాచారి, అభిషేక్, నాగేశ్, శ్రీధర్, శ్రీకర్ సౌమ్య కృష్ణారెడ్డి తదితరులు ఉన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ



**పాలమూరు మేజర్ న్యూస్:** పట్టణంలోని 11వ వార్డ్ పాత పాలమూరులోని లబ్ధిదారుల ఇందిరమ్మ ఇండ్లకు వార్డ్ ఆఫీసర్ సంధ్య లబ్ధిదారులు శోభ ఆంజనేయులు, సైట్ ఇంజినీర్ రవి స్థానిక యువ నాయకులు రమేష్ బాబుతో కలిసి మంగళవారం భూమి పూజను చేశారు. అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇస్తుందని అధికారులు తెలిపారు. కార్యక్రమంలో బిల్ కలెక్టర్ రాజశేఖర్, వార్డు నాయకులు,లక్ష్మణ్, స్థానికులు పాల్గొన్నారు.

# పదవి విరమణ పొందిన రిటైర్డ్ హెడ్మాస్టర్‌ని సన్మానించిన గద్వాల ఎమ్మెల్యే



**గద్వాల ప్రతినిధి మేజర్ న్యూస్:** గద్వాల ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల హెడ్మాస్టర్‌గా విధులు నిర్వహించిన ఎ.ఇమ్మానియేల్ పదవి విరమణ పొందడం జరిగినది. ఎమ్మెల్యే గద్వాల నియోజకవర్గం అభివృద్ధి పనుల కొరకు హైదరాబాద్‌కి వెళ్లడంతో పదవి విరమణ కార్యక్రమానికి హాజరు కాలేదు. కాబట్టి గద్వాల ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో పదవి వివరణ పొందిన రిటైర్డ్ హెడ్మాస్టర్ ఎ.ఇమ్మానియేల్ ని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి పుష్పగుచ్ఛం ఇచ్చి ఘనంగా సత్కరించారు. అదేవిధంగా రిటైర్ హెడ్మాస్టర్ ఎ.ఇమ్మానియేల్ జన్మదిన సందర్భంగా ఎమ్మెల్యే జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జె విజయ్ కుమార్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బాబర్, మాజీ కౌన్సిలర్ మురళి, నాయకులు గోవిందు ధర్మ నాయుడు, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల తల్లిదండ్రుల భాగస్వామ్యంతో విద్యా భరోసా - ప్రధానోపాధ్యాయులు ఢీ.శేఖర్




**కృష్ణ మేజర్ న్యూస్:** పాఠశాల ఉపాధ్యాయుబృందం, విద్యార్థుల తల్లిదండ్రుల సహకారం సమిష్టి భాగస్వామ్యంతో విద్యాభరోసాతో విద్యార్థులో మెరుగైన విద్యావారిలో సామర్థ్యాలు, నైపుణ్యాలు మెరుగుపరిచేందుకు దోహదపడుతుందన్ని ప్రధానోపాధ్యాయులు ఢీ శేఖర్ అన్నారు. మంగళవారం మండలంలోని ముడుమాల ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు ఆధ్వర్యంలో మేగా పేరెంట్స్ ,టీచర్స్ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గత సంవత్సర కాలంలో పాఠశాలలో జరిగిన విద్యాఅభివృద్ధి, విద్యార్థుల హాజరు, చదువుల పండుగ యొక్క ఫలాలు, స్వచ్ఛంద సేవ సంస్థలు, పూర్వ విద్యార్థుల సహాయ సహకారాలు, బేస్ లైన్ టెస్ట్ రిజల్ట్స్ ను గ్రామస్తులతో పాటు విద్యార్థుల తల్లిదండ్రులతో క్షుణ్ణంగా చర్చించి వారి సలహా సూచనలు తీసుకున్నట్లు ప్రధానోపాధ్యాయులు పేర్కొన్నారు.అదేవిధంగా బీటీఎం సేవా ఫౌండేషన్ వ్యవస్థాపకులు బి. తిమ్మయ్య కు ఇటీవల డాక్టరేట్ వచ్చిన శుభ సందర్భంగా ఆయనకు పాఠశాల ఉపాధ్యాయ బృందం, గ్రామ ప్రజలు ఘనంగా శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఢీ. శేఖర్, ఉపాధ్యాయ బృందం భారతి, రవికుమార్, జ్యోతి, అస్మానిషాత్, పద్మావతమ్మ, పిఈటి సోఫీ, వాలంటీర్లు శివలీల, శిరీష, బిటియం సేవా ఫౌండేషన్ వ్యవస్థాపకులు డా" తిప్పయ్య, మాజీ సర్పంచ్ అశోక్ గౌడ్, భీమశంకర్, దండు రాఘవేంద్ర, కాద్రు తమ్మప్ప, ఆంజనేయులు, కృష్ణయ్య, శ్రీనివాస్, శివప్ప, వెంకటేష్ గౌడ్, విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామస్తులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ వైద్యుల దినోత్సవం




**అమరచింత, మేజర్ న్యూస్:** జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా అమరచింత మండల కేంద్రంలోని డిఎంఆర్ ప్రభుత్వ ప్రాథమిక ఆసుపత్రిలో మంగళవారం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా వైస్ చైర్మన్ సయ్యద్ కలాం పాషా ఆధ్వర్యంలో డాక్టర్లకు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కలాం పాషా మాట్లాడుతూ వైద్యులు చేస్తున్న సేవలు అమూల్యమైనవని, ప్రజల కోసం వైద్యవృత్తిని నమ్ముకొని సేవలందిస్తున్న మనకు కనిపించే దేవుళ్ళు అని అభినందించారు. రోగులకు అండగా నిరంతరం వైద్య సేవలు అందించి పునర్జన్మనిస్తున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఫయాజ్, డాక్టర్ మానస, డాక్టర్ నికిత, హెల్త్ సూపర్వైజర్ సురేందర్ గౌడ్, ఆదిలక్ష్మి, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అధిక వర్షాల కారణంగా వరదలు వస్తే ఎదుర్కొనేందుకు జిల్లా అధికార యంత్రాంగం సిద్ధంగా ఉండాలి...

**- జిల్లాలో అకస్మాత్తుగా వరదలు వస్తే ఎదుర్కొనేందుకు జిల్లా యంత్రాంగం సర్వసన్నద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు.**

**- విపత్తు నిర్వహణ శాఖ అధికారుల సమీక్ష సమావేశంలో ...జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి...**



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో భారీ వర్షాలు పడే అవకాశం ఉన్నదని వాతావరణ శాఖ చేస్తున్న హెచ్చరికల నేపథ్యంలో మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో విపత్తు నిర్వహణ పై లైన్ డిపార్ట్మెంట్ అధికారులతో కలెక్టర్ ముందస్తు సన్నద్ధత పై సమావేశం నిర్వహించారు. 2009 సంవత్సరంలో వచ్చిన వరదలకు వనపర్తి జిల్లాలోని ఏఏ మండలాలలో ఏ ఏ గ్రామాలు వరదలకు గురయ్యాయో వాటికి సంబంధించిన వివరాలు నది పరివాహక ప్రాంతంలో తీసుకోవలసిన ముందస్తు చర్యలపై సంబంధిత అధికారులకు దిశా నిర్దేశం చేశారు. జిల్లాలోని అమర్చింత, ఆత్మకూర్, చిన్నంబావి, కొత్తకోట, పెబ్బేర్ తదితర ప్రాంతాల్లో అధిక వర్షాలు, లేదా కర్ణాటక, మహారాష్ట్ర లలో అధిక వర్షాల వల్ల కృష్ణా నది ఉధృతంగా ప్రవహించే ప్రమాదం ఉంటుందని అందుకు అనుగుణంగా ఆయా మండలాల్లో లైన్ డిపార్ట్మెంట్ సిబ్బందితో సమన్వయం చేసుకుంటూ ప్రజల, జంతువుల ప్రాణ నష్టం, జరుగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. సంబంధిత మండలంలోని లైన్ డిపార్ట్మెంట్ అధికారులు గ్రామ సిబ్బంది, రాజకీయ నాయకుల యొక్క పేర్లు వారి ఫోన్ నెంబర్లతో జాబితా తయారు చేసుకుని అట్టి జాబితా అన్ని శాఖల అధికారులు, సిబ్బంది వద్ద ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రమాదం వచ్చినప్పుడు ఒకరినొకరు క్షణాల్లో సంప్రదింపులు చేసుకోని ప్రజలను పునరావాస ప్రాంతాలకు తరలించడం, వారికి భోజనం, మంచినీరు, ఇతర మౌలిక వసతులు కల్పించే విధంగా ముందుగానే అన్ని సిద్ధం చేసి పెట్టుకోవాలని ఆదేశించారు.వరదలు వస్తాయి అని తెలిసినప్పుడు అధికారులు, సిబ్బంది ఎవరు సెలవు పై వెళ్ళడానికి వీలు లేదని అందరూ తమ కార్యాలయాల్లో, గ్రామాల్లో ఉపస్థితమై ఉండాలని ఆదేశించారు. వరదలు వస్తె రోడ్డు, వంతెనలు, కాజ్‌వేల నుండి మనుషులు, వాహనాలు దాటే ప్రయత్నంలో కొట్టుకోపోతారని, అలాంటి వంతెనలు, కాజ్ వే లను ముందే గుర్తించి ప్రమాదానికి ముందే సిబ్బందిని పెట్టీ రోడ్డు, వంతెనలు దాటకుండా హెచ్చరిక ఫ్లెక్సీ లు పెట్టడం, కంప తారు తో మూసీ వేయడం వంటివి చేయాలని సూచించారు. గజ ఈతగాళ్లను మాట్లాడి సిద్ధంగా పెట్టుకోవడం, కలెక్టరేట్ తో పాటు మండలంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసుకోవడం, 24/7 సిబ్బందిని నియమించడం వంటి ముందస్తు ప్రణాళికలు సిద్ధంగా చేసుకోవాలని ఆదేశించారు. వరదలు వచ్చి పోయాక వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉంటుందని అందువల్ల ప్రాంతాలను శుభ్రం చేయించడం, బ్లీచింగ్ చేయడం, వైద్య సహాయాలు చేయడం వంటివి పకడ్బందీగా జరగాలన్నారు. అవసరమైన మందులు ముందుగానే సిద్ధంగా ఉంచుకోవాలని వైద్య శాఖ అధికారిని.ఆదేశించారు. మండల తహసిల్దార్లు పోలీస్ అధికారులు పంచాయతీ శాఖ అధికారులు సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు. తహసిల్దార్ మండల నోడల్ అధికారిగా ఉంటారని సూచించారు ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు ఆర్డిఓ సుబ్రహ్మణ్యం ముఖ్య ప్రణాళిక అధికారి భూపాల్ రెడ్డి, మత్స్య శాఖ అధికారి లక్ష్మప్ప, విద్యుత్ శాఖ డి.ఈ శ్రీనివాస్, ఫైర్ శాఖ అధికారులు, కొత్తకోట సిఐ శివకుమార్, తహసిల్దార్లు, స్టేషన్ హౌస్ ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.

## పెబ్బేరు మండలంలో పలు ప్రభుత్వ పాఠశాలలను సందర్శించిన బిఆర్ఎస్ విద్యార్థి విభాగం నేతలు...



**పెబ్బేర్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలను మంగళవారం బీ ఆర్ ఎస్ రాష్ట్ర అధ్యక్షులు గెల్లు శ్రీనివాస్ యాదవ్ పిలుపు మేరకు వనపర్తి జిల్లా బిఆర్ఎస్ విద్యార్థి విభాగం నాయకులు ప్రభుత్వ పాఠశాలలను సందర్శించారు.. మండలంలోని పెబ్బేర్ కిష్టారెడ్డిపేట, కంచిరావుపల్లి, రంగాపూర్ హై స్కూల్ లను సందర్శించడం జరిగింది. ప్రహరీ కాంపౌండ్, డైనింగ్ హాల్ లేదు, కంప్యూటర్ కూడా లేవు ప్రహరీ గేటు కూడా లేకపోవడంతో పందులు , కుక్కలు పాఠశాలలో సంచరిస్తున్నాయి అని త్రాగునీటి సమస్యలు కూడా వున్నాయి అని విద్యార్థులు తెలియజేయడం జరిగింది. అదేవిధంగా బిఆర్ఎస్ నాయకులు విద్యార్థులను ప్రభుత్వం నుండి దుస్తువులు, పాఠ్యపుస్తకాలు సరిగ్గా అందుతున్నాయా లేదా అని అలాగే మధ్యాహ్నం భోజనం గురించి, మరియు పాఠశాల సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగింది. అలాగే గత ప్రభుత్వం మన ఊరు మనబడి లో మంజూరు అయినా స్కూల్లో పనులను నిలిపివేసి, అమ్మ ఆదర్శ పాఠశాల ద్వారా కొత్త పనులకు మాత్రమే అవకాశం కల్పిస్తున్నారు.ఈ విధంగా చేయడం ద్వారా పాత పనులన్నీ అలాగే వాయిదాలు పడుతున్నాయని, వాటిని త్వరగా పూర్తి చేయాలి, ఈ సమస్యలన్నీటిని వీలైనంత త్వరగా ప్రభుత్వం పరిష్కరించాలని లేదంటే మునుముందు విద్యార్థి ఉద్యమాలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ శేఖర్, లక్ష్మణ్ గౌడ్, శివప్రసాద్ బానుప్రకాష్,సాయికుమార్ చారి తదితరులు ఉన్నారు.

## వైద్యులు ఆసుపత్రికి వచ్చే రోగులకు చికిత్స చేయడమే కాకుండా, మంచి మాటలతో వారిలో మానసిక ఆత్మవిశ్వాసాన్ని కూడా పెంపొందించాలి: జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



**వనపర్తి టౌన్ మేజర్‌న్యూస్:** జాతీయ వైద్యుల దినోత్సవం పురస్కరించుకొని మంగళవారం నర్సింగాయపల్లి గ్రామ పరిధిలో ఉన్న ఎం సి హెచ్ లో నిర్వహించిన వేడుకలకు కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జాతీయ వైద్యుల దినోత్సవాన్ని మెడికోస్ బ్లడ్ డొనేషన్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ రక్తదాన శిబిరాన్ని నిర్వహించిన మెడికోస్ బ్లడ్ డొనేషన్ క్లబ్ నిర్వాహకులను కలెక్టర్ అభినందించారు. మున్ముందు రోజుల్లో కూడా క్లబ్ తరపున ఇలాంటి మంచి కార్యక్రమాలు చేపట్టాలని వైద్య విద్యార్థులను అభినందించారు. కలెక్టర్ మాట్లాడుతూ వైద్యులు ఆసుపత్రికి వచ్చే రోగులకు చికిత్స చేయడమే కాకుండా, మంచి మాటలతో వారిలో మానసిక ఆత్మవిశ్వాసాన్ని కూడా పెంపొందించాలని అన్నారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు చికిత్స చేయడంతో పాటు అసలు రోగాల బారిన పడకుండా వారి ఆరోగ్యం బాగుండేలా రెండు మూడు వైద్య సలహాలు కూడా ఇవ్వాలని చెప్పారు. ఇలా చొరవ తీసుకొని పనిచేసినప్పుడే మంచి సమాజాన్ని నిర్మించగలమని అన్నారు. సేవలో ముందుంటే పేరు ప్రతిష్టలు వాటి అంతటవే వస్తాయని చెప్పారు. ముఖ్యంగా వైద్య వృత్తిలో ఉన్నవారు ఎక్కడ ఉన్న ఆ స్థానిక భాషను నేర్చుకోవడం చాలా ముఖ్యమని, భాష నేర్చుకోవడం ద్వారా రోగులతో సులువుగా మాట్లాడగలరని వారి బాధలను అర్థం చేసుకోగలరని చెప్పారు. జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా కలెక్టర్ సమక్షంలో వైద్య విద్యార్థులు కేక్ కట్ చేశారు. అనంతరం కలెక్టర్ నూతనంగా నిర్మించిన క్రిటికల్ కేర్ యూనిట్ భవనాన్ని ఇంజనీరింగ్ అధికారులతో కలిసి పరిశీలించారు. ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపల్ కిరణ్మయి, జిజిహెచ్ సూపర్డెంట్ రంగారావు, ఇతర వైద్యాధికారులు, వైద్య విద్యార్థులు పాల్గొన్నారు.

## వైద్య సేవలు అందిస్తున్న డాక్టర్స్ కి డాక్టర్స్ డే శుభాకాంక్షలు

**దామరగిద్ద మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం డాక్టర్స్ డే సందర్భంగా ఆరోగ్య కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న డాక్టర్స్ కు వెంకట్ రాంరెడ్డి ఫార్మసీ ఆఫీసర్, వెంకటేష్ సూపర్ వైజర్, మరియు,కిష్టమ్మ సూపర్ వైజర్ లు ఘనంగా సన్మానిచడం జరిగింది.ఆయుష్ మాన్ ఆరోగ్య మందిర్ డాక్టర్స్ డా "ఐశ్వర్య, డా "హరిచందన,డా "భరతసింహ రెడ్డి, డా "సోహెల్, డా "స్రవంతి, అందరికి ఘనంగా సన్మానం చేయడం జరిగింది. డా "సుదేష్ణ మాట్లాడుతూ వైద్య వృత్తి లో ఉండి ప్రజలకు సేవ చేయడం చాలా తృప్తి నిస్తుందని సేవ చేయడం లో ఆనందం ఉంటుంది అని చెప్పారు.ఇట్టి కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని నర్సింగ్ ఆఫీసర్ శివలీల, శ్రీనివాస్ రెడ్డి ల్యాబ్ టెక్నీషియన్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## పది మండల టాపర్ మహేశ్వరికి సన్మానం



**కృష్ణ మేజర్ న్యూస్ :** ఇటీవల విడుదలైన పదవ తరగతి ఫలితాల్లో మండల స్థాయిలో (తెలుగు మీడియం) మొదటి స్థానంలో నిలిచిన కున్సి పీఎం జడ్పీ హైస్కూల్ కు చెందిన మహేశ్వరిను ఘనంగా సన్మానించారు. మంగళవారం జిల్లా కేంద్రంలో ఎస్ ఆర్ గార్డెన్లో విలేజెస్ ఇన్ పార్టిసిపేషన్ (విఐపి) సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థి మహేశ్వర్ ను శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ప్రోత్సాహకంగా విద్యార్థి పై చదువుల కోసం రూ. 25 వేలు ఆర్థిక సహాయం అందించి తల్లిదండ్రులకు మరియు పాఠశాల ఉపాధ్యాయులకు వస్త్రాలు, మొక్కలు అందించారు. అదేవిధంగా జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్, జిల్లా విద్యాధికారి గోవిందరాజులు, విఐపి ప్రతినిధులు మనోహర్ రెడ్డి ,నాగేంద్ర స్వామి, టీకే శర్మ విద్యార్థి టాపర్ ను అభినందించి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతం నుండి చదివి మహేశ్వరి వంటి విద్యార్థులు మంచి ఫలితాలతో మండల టాపర్ గా నిలిచి, మండలానికి, పాఠశాలకు , తల్లిదండ్రులకు గర్వకారణం, స్ఫూర్తిదాయకం అన్నారు. గ్రామ అభివృద్ధికి తల్లిదండ్రుల సహకారానికి ప్రతిరూపమని ,భవిష్యత్తులో కూడా బాగా చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని అభినందిస్తూ, ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సంతోషి, ఉపాధ్యాయులు నరేందర్ ,భారతి, విద్యార్థి తల్లిదండ్రులు మహాదేవప్ప శరణమ్మ, వార్డు సభ్యులు బాలరాజు ,మాలప్ప తదితరులు పాల్గొన్నారు.

## వనపర్తి జిల్లా వ్యాప్తంగా 30 పోలీస్ యాక్ట్ అమలు జిల్లా ఎస్పీ రావుల గిరిధర్

### ముందస్తు అనుమతి లేకుండా ర్యాలీలు, సమావేశాలు, బహిరంగసభలు నిషేధం



**వనపర్తి క్రైమ్ మేజర్ న్యూస్ :** వనపర్తి జిల్లా శాంతి భద్రతల పరిరక్షణ దృష్ట్యా వనపర్తి జిల్లా వ్యాప్తంగా నెల రోజుల పాటు "30 పోలీస్ ఆక్ట్" అమల్లో ఉంటుందని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. 30 పోలీస్ ఆక్ట్ ఈ నెల, జులై 01 నుండి 30 వరకు అమల్లో ఉన్నందున జిల్లాలో పోలీసు అధికారుల అనుమతులు లేకుండా ఎలాంటిర్యాలీలు, సమావేశాలు, ఊరేగింపులు, ధర్నాలు, ఫంక్షన్ హాల్లో కార్యక్రమాలు, బహిరంగ సభలు, ప్రజలు గుమిగూడి ఉండే విధంగా కార్యక్రమాలు నిర్వహించడానికి సన్నాహాలు చేయరాదని తెలిపారు అనుమతులు లేకుండ పై కార్యక్రమాలు నిర్వహించిన నిర్వాహకులపై చట్టపరమైన చర్యలు తప్పవని తెలిపారు. ప్రజా జీవనానికి ఇబ్బంది కలిగించేందుకు దారి తీసే సమావేశాలు, జన సమూహం చేయడం పూర్తిగా నిషేధమని తెలిపారు. సోషల్ మీడియా నందు అనవసరమైన విషయాలను, రాజకీయ నాయకుల, కుల మతాల మధ్య చిచ్చు పెట్టే అంశాలను వ్యాప్తి చేసిన వారిపై కేసులను నమోదు చేయబడతాయని తెలిపారు. చట్టపరంగా జారీ చేసిన ఆదేశాలను ఎవరైనా ఉల్లంఘించినట్లయితే 30 పోలీస్ ఆక్ట్ ప్రకారం శిక్ష అర్హులవుతారని తెలిపారు. నిషేధంలో ఉన్న నిబంధనలు తప్పనిసరిగా అందరూ పాటించాలని ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించాలన్న ముందస్తు దరఖాస్తు చేసుకునే అనుమతులు తీసుకోవాలని ఎస్పీ కోరారు.

## 108 అంబులెన్స్ లో కాన్పు తల్లి బిడ్డ క్షేమం...

### కాన్పులో చాకచక్యంగా వ్యవహరించిన అంబులెన్స్ వైద్య సిబ్బంది బుద్వేష్. భాస్కర్..



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** పానగల్ మండల పరిధిలోని గోప్లాపూర్ గ్రామానికి చెందిన మహేశ్వరమ్మ అంబులెన్స్ లో కాన్పు జరిగి తల్లి బిడ్డ క్షేమంగా ఉన్న సంఘటన మంగళవారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. మండల పరిధిలోని గోపులాపురం గ్రామానికి చెందిన మహేశ్వరమ్మకు మంగళవారం తెల్లవారుజామున తీవ్రమైన మొదటి కాన్పు ప్రసవ నొప్పులు రావడంతో కుటుంబ సభ్యులు 108 అంబులెన్స్ కి సమాచారం అందించారు. మహేశ్వరమ్మను కాన్పు కోసం 108 అంబులెన్సు వనపర్తిలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో దావాజ్ పల్లి స్టేజి సమీపంలో పసవ నొప్పులు తీవ్రం కావడంతో అంబులెన్స్ లోని అత్యవసర వైద్య సిబ్బంది బుద్వేష్, భాస్కర్ చాకచౌక్యంగా వ్యవహరించి మహేశ్వరమ్మకు అంబులెన్స్ లోనే కాన్పు నిర్వహించారు. మహేశ్వరమ్మ పండంటి మగ బిడ్డకు జన్మనిచ్చింది. అనంతరం తల్లి బిడ్డను వనపర్తి లోని ఎంసిఎచ్ హాస్పిటల్ నందు చేర్పించారు. సుఖ ప్రసవం నిర్వహించిన అంబులెన్స్ సిబ్బందికి మహేశ్వరమ్మ కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## రాష్ట్ర నూతన బీజేపీ అధ్యక్షుడు అభినందనలు తెలిపిన బీజేపీ జిల్లా కౌన్సిల్ మాచర్ల అజయ్ గౌడ్



**రేవల్లి మేజర్ న్యూస్ :** బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా నూతనంగా ఎన్నికైన ప్రముఖ న్యాయవాది రామచందర్ రావు ను మండలానికి చెందిన బీజేపీ వనపర్తి జిల్లా కౌన్సిల్ మెంబర్ మాచర్ల అజయ్ గౌడ్ కావాలవడం జరిగింది. పార్టీ లో చిన్న స్థాయి పని చేస్తూ ఎన్నో ఒడిదుకులు ఎదుర్కొని రాష్ట్ర బీజేపీ పార్టీ అధ్యక్షుడు గా ఎదిగి తమ కు ఎంతో స్ఫూర్తి దయకం అని,రాష్ట్ర బీజేపీ పార్టీ అధ్యక్షుడుగా ఎన్నికైనందుకు రామచంద్ర రావు కు అభినందనలు తెలిపారు.రామచంద్ర రావు అధ్యక్షుడిగా తెలంగాణ రాష్ట్రము లో బీజేపీ పార్టీ అధికారం లోకి వచ్చేలాగా అందరూ పార్టీ నాయకులు, కార్యకర్తల తో కలిసి పనిచేసే విధంగా ప్రణాళిక రూపొందించాలని కోరారు.

## స్థానిక ఎన్నికల ఎత్తుగడ



**గోపాలపేట మేజర్ న్యూస్ :** రాబోయే స్థానిక ఎన్నికల దృష్టిలో పెట్టుకొని కాంగ్రెస్ ప్రభుత్వం రైతుబంధు 10 నుంచి 14 ఎకరాల వరకు ఇవ్వడం జరిగిందని ఇది కేవలం ఎన్నికల ఎత్తుగడే మాత్రమే అని మండల టిఆర్ఎస్ నాయకులు అన్నారు మంగళవారం మండల పరిధిలోని తాడపత్రి గ్రామంలో సందర్శించారు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా కేవలం ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని రైతు బంధు ఇస్తుందని తెలిపారు రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తగిన బుద్ధి చెప్తారని అన్నారు ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బాలరాజు నాయకులు చంద్రశేఖర్ ఎండి మతిన్ మన్యం నాయక్ ఎద్దుల గోపాల్ బి శ్రీనివాసులు కాశీనాథ్ శంకరయ్య కృష్ణయ్య శేఖర్ యాదవ్ వడ్డెమాన్ రవి డి నాగరాజు జహంగీర్ మహేందర్ తదితరులున్నారు.

## రూరల్ డెవలప్మెంట్ సొసైటీ వనపర్తి ఆధ్వర్యంలో గ్రామస్థాయి బాలల పరిరక్షణ కమిటీ ఏర్పాటు



**మదనాపురం మేజర్ న్యూస్:** సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం బాల బాలికలను రక్షించడంలో భాగంగా మంగళవారం రోజున మదనపురం మండలంలోని కొత్తపల్లి గ్రామంలో నూతన గ్రామ స్థాయి బాల పరిరక్షణ కమిటీ వేయడం జరిగింది. ఈ కమిటీకి చైర్మన్ గా స్పెషల్ ఆఫీసర్ జె.కె మోహన్ తహసిల్దార్ మరియు పంచాయితీ కార్యదర్శి రవిప్రకాష్, కన్వీనర్గా స్కూల్ హెడ్ మిస్ట్రెస్ పుష్పలత, సువర్ణ( అంగన్వాడీ టీచర్) మెంబెర్స్గా నాగమణి ( ఆశావర్కర్) ఎన్నుకోవడం జరిగింది.అలాగే ఏవరైనా 18 సంవత్సరాలు నిండనీ అమ్మాయికి, 21 సంవత్సరాలు నిండని అబ్బాయికి పెళ్లిళ్లు చేయకూడదని, పిల్లలని బడికి మాన్పించి పనిలో ఉంచినట్లు అయితే... బాలకార్మిక చట్ట కింద కేసు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. ఎవరైనా బాల్యవివాహాలు చేసిన, బాలల వేధింపులకు గురిచేసిన వెంటనే చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098 లేదా 112 మరియు పోలీస్ 100 వారికి సామాచారం అందించాలని తెలియచేయడం జరిగింది. అలాగే ఇలాంటి పనులను చేసిన, ప్రోత్సహించిన కూడా చట్టపరమైన చర్యలు ఉంటాయని ఆర్ డి ఎస్ సోషల్ మోబిలిజర్ దివ్యభారతి తెలిపారు.

## గ్రామాల్లో ముమ్మరంగా కాంగ్రెస్ నూతన కమిటీలు మాజీ ఎంపీపీ బండ పర్వతాలు



**తెలకపల్లి మేజర్ న్యూస్ :** తెలకపల్లి మండల పరిధిలోని ముమ్మరంగా గ్రామాల్లో నూతన కాంగ్రెస్ కమిటీలు జరుగుతున్నాయి మాజీ ఎంపీపీ బండ పర్వతాలు కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో గ్రామాల్లో కాంగ్రెస్ బలోపేతం కావడానికి కాంగ్రెస్ నాయకులు ఎంతో కష్టపడి పని చేయాలని ఆయన అన్నారు కారువంగా గ్రామ అధ్యక్షులు గాజుల తిరుపతయ్య తాళ్లపల్లి గ్రామ అధ్యక్షులు మామిడి శేఖర్ గౌడ్ నడిగడ్డ గ్రామ అధ్యక్షులు ఎండి నిరంజన్ వివిధ గ్రామాల్లో నూతన కమిటీలు జరుగుతున్నాయి ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బండ పర్వతాలు బండపల్లి మాజీ సర్పంచ్ రెడ్డి మాజీ ఎంపిటిసి బొప్పపల్లి నిరంజన్ సింగిల్ విండో వైస్ చైర్మన్ మామిళ్ళపల్లి యాదయ్య గౌరెడ్డిపల్లి మాజీ సర్పంచి సూర్య బాలగౌడ్ కిరణ్ అనిల్ మైనార్టీ నాయకులు ఫరీద్ బి రమేష్ కొమ్ము ఎల్ఐసి శేఖర్ శివాజీ ఎల్ల స్వామి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా వ్యాప్తంగా 30 పోలీస్ యాక్ట్ అమలు జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్

**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్:** శాంతి భద్రతల పరిరక్షణ దృష్ట్యా నారాయణపేట జిల్లా వ్యాప్తంగా ఈ నెల రోజుల పాటు "30 పోలీస్ ఆక్ట్" అమల్లో ఉంటుందని జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ 30 పోలీస్ ఆక్ట్ జులై 31వ తేది వరకు అమల్లో ఉన్నందున జిల్లాలో పోలీసు అధికారుల అనుమతులు లేకుండా ఎలాంటి ర్యాలీలు, సమావేశాలు, ఊరేగింపులు, ధర్నాలు, ఫంక్షన్ హాల్లో కార్యక్రమాలు, బహిరంగ సభలు, ప్రజలు గుమ్మిగుడి ఉండే విధంగా కార్యక్రమాలు నిర్వహించడానికిసన్నాహాలు చేయరాదని తెలిపారు. నిషేధంలో ఉన్న నిబంధనలు తప్పనిసరిగా అందరూ పాటించాలని ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించాలన్న ముందస్తు దరఖాస్తు చేసుకునే అనుమతులు తీసుకోవాలని ఎస్పి తెలిపారు

### కేంద్ర ప్రభుత్వం భీమా పథకాలను సద్వినియోగం చేసుకోవాలి - లీడ్ బ్యాంక్ మేనేజర్ విజయ్ కుమార్

**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** కేంద్ర ప్రభుత్వ ఇన్సూరెన్స్ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని లీడ్ బ్యాంకు మేనేజర్ విజయ్ కుమార్ తెలిపారు. ఇన్సూరెన్స్ పథకాలైన ప్రదానమంత్రి సురక్ష భీమా యోజన, జీవన జ్యోతి భీమా యోజన మరియు అటల్ పెన్షన్ యోజన మొదలగు పథకాల సబ్యత్వ నమోదు కై మూడు నెలల జన్-సురక్ష కార్యక్రమం పై మంగళవారం ఉట్కూర్ తాసిల్దార్ ఆఫీసు ప్రాంగణనలో గ్రామ ప్రజల సమక్షంలో లాంఛనముగా ప్రారంభించారు. ఉట్కూర్ తాసిల్దార్, ఎంపీడీఓ, ఎస్బిఐ ఉట్కూర్ బ్రాంచ్ మేనేజర్, లీడ్ బ్యాంక్ మేనేజర్ విజయ్ కుమార్, సీఎఫ్ఐటీం ఉట్కూర్ గ్రామవాసులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఉద్దేశించి లీడ్ బ్యాంక్ మేనేజర్ విజయ్ కుమార్ మాట్లాడుతూ ఈ జన్-సురక్ష కార్యక్రమం మూడు నెలల పాటు జిల్లా లోని అన్ని బ్యాంక్ బ్రాంచీల్లో అందుబాటులో ఉంటుందని జిల్లాల్లోని అన్ని గ్రమాల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగించుకోవాలని కోరారు. పిఎంజేడివై సున్నా బ్యాలెన్స్ ఖాతాలు తెరవడం, పిఎంఎస్బివై, పిఎంజేజేబివై, ఏపివై2, కేవైడి అవసరమైన ఖాతాదా రులకు తిరిగి కే వై సి చేయడము, డిజిటల్/సైబర్ మోసలపై, వివిద కారణాల వల్ల చాలా కాలంగా క్లెయిమ్ చెయ్యని పొదుపు/ఫిక్సెడ్ ఖాతాలపై అవగాహన కల్పించారు.ఈ రోజే ఖాతా తెరుచుకోండనీ, జన్ సురక్ష ఇన్సూరెన్స్ పథకాలలో నమో దు చేసుకోవాలి దగ్గరలో ఉన్న బ్యాంక్ బ్రాంచ్ను సంప్రదించాలని తెలిపారు.

## లేబర్ కోడ్ లను రద్దు చేయాలి - టీయూసీఐ జిల్లా అధ్యక్షులు సి.హనుమంతు.



**గద్వాల టౌన్ మేజర్ న్యూస్:** జులై 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని టియూసిఐ జిల్లా అధ్యక్షులు సి.హనుమంతు సిఐటియూ జిల్లా ప్రధాన కార్యదర్శి వివి నరసింహ కార్మిక వర్గానికి పిలుపు ఇచ్చారు. మంగళవారం గద్వాల పట్టణంలోని స్థానిక సీఐటీయు జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ కార్మిక, రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ కనీస వేతనాలు నెల 26,000 ఇవ్వాలని డిమాండ్ చేస్తూ అదే విధంగా మోడీ ప్రభుత్వం నేషనల్ ఫ్లోర్ మినిమం వేసును రోజుకు 178 రూపాలుగా నిర్ణయించి కార్మిక ద్రోహానికి పాల్పడిందన్నారు. ఈ లేబర్ కోడ్ లలో కనీస వేతన నిర్ధారణ బోనస్ ఫార్ములా ఓవర్ టైం అలవెన్స్ ఇన్స్టిట్యూట్ వంటివి నీరుగార్చబడ్డాయని, కార్మికులను కట్టు బానిసలుగా తయారు చేసేటటువంటి నాలుగు లేబర్ కోడ్స్ లు రద్దు చేయాలని, కనీస పెన్షన్ 9000 రూపాయలు అమలు చేయాలని సామాజిక భద్రత కోడు అమలు వల్ల ఉద్యోగులు పొందే ఈపీఎఫ్ కంట్రిబ్యూషన్ 12 నుండి 10 శాతానికి తగ్గిపోతుంది ఈ కోడు అమలయితే భవిష్యత్తులో ఈపీఎఫ్ సౌకర్యం తొలగించడమే కేంద్ర ప్రభుత్వ పథకాలను అమలు చేసే గ్రామపంచాయతీ వర్కర్స్, స్కీం వర్కర్స్ అంగన్వాడి ఆశ మధ్యాహ్నం భోజనం లేబర్ డిపార్ట్మెంట్ స్వయంగా నిర్వహిస్తున్న నేషనల్ చైల్డ్ లేబర్ ప్రాజెక్టులో పని చేస్తున్న టీచింగ్ నాన్ టీచింగ్ సిబ్బందికి ఈపీఎఫ్ ఈఎస్ఐలు ఈ కోడ్ అనుమతించకపోవడం చాలా అన్యాయం యాజమాన్యాల ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీల ప్రయోజనాల కోసమే ఈఎస్ఐ ను బలహీనపరుస్తున్నాయని,ఇలాంటి కోడ్ లను ను వెంటనే రద్దు చేయాలని, రైతు రుణాలు మాఫీ చేసి కనీస పంటల మద్దతు ధర చట్టాన్ని అమలు చేయాలని, ఈ సమస్యల పరిష్కారం కోసం జులై 9న జరుగు దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని కార్మిక వర్గానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు ఉప్పేర్ నరసింహ సీఐటీయూ నాయకులు మోష,సులేమాన్ టీయూసిఐ జిల్లా నాయకులు రంగన్న తదితరులు పాల్గొన్నారు.

## తహసిల్దార్లతో కలెక్టర్ సమీక్ష



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ వీసీహాల్‌లో మంగళవారం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ జిల్లాలోని అన్ని మండలాల తహసీల్దార్లతో వరదల ప్రవాహం, భూభారతి పెండింగ్ దరఖాస్తులు, నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకం భూసే కరణ, కొత్త రేషన్ కార్డుల జారీ పై సమీక్ష జరిపారు. ప్రస్తుతం సీజన్ లో వరదల ప్రవాహ సమాచారంపై అధికారులు అప్రమత్తంగా ఉండి ఎప్పటికప్పుడు ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. వరద నివారణ పై తీసుకోవాల్సిన జాగ్రత్తలు, కృష్ణా నదీ తీర ప్రాంతాల్లో ముందస్తుగా చేపట్టాల్సిన చర్యల గురించి మక్తల్, మాగనూరు, కృష్ణా మండలాల తహసీల్దార్లకు తగు సలహాలు,సూచనలు ఇచ్చారు.జిల్లాలోని నదుల ప్రవాహం మొదటి దశ ఎంత, ప్రమాద స్థాయి ఎంత అనే పూర్తి వివరాలను ఆయా మండలాల తహసిల్దార్లను అడిగి తెలుసుకున్నారు. భూ భారతి పెండింగ్ దరఖాస్తులను వీలైనంత త్వరగా పరిష్కరించాలన్నారు. నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకం మూడో దశ భూ సేకరణ పనులు ఎంత వరకు వచ్చాయని, ఇంకా ఎన్ని ఎకరాల భూ సేకరణ చేపట్టాల్సి ఉందని అడిగారు. అధికారులు సమన్వయంతో భూసేకరణను పూర్తి చేయాలన్నారు. కొత్తరేషన్ కార్డుల కోసం వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి అర్హులందరికీ కార్డులు వచ్చేలా చూడాలని తహసిల్దార్లకు ఆమె సూచించారు. ఈ సమీక్షలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వర్, ట్రైనీ కలెక్టర్ ప్రణయ్ కుమార్, ఆర్డీవో రామచందర్ నాయక్, అన్ని మండలాల తహసీల్దార్లు పాల్గొన్నారు.

## నిబంధనల ప్రకారం గృహ నిర్మాణం చేసుకోవాలి : కమిషనర్ మహమ్మద్ షేక్



**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** నిబంధనల ప్రకారం గృహనిర్మాణం చేసుకోవాలని కమిషనర్ మహమ్మద్ షేక్ తెలిపారు. మంగళవారం పట్టణ పరిధిలోని ఇందిరమ్మ ఇండ్లు లబ్ధిదారులకు పురపాలక సంఘం నుండి ప్రొసీడింగ్స్ అందుకున్న ప్రతిఒక్కరు ఇందిరమ్మ ఇండ్లను నిబంధనల ప్రకారం గృహనిర్మాణం మొదలు పెట్టాలని సూచించారు, పట్టణ పరిధిలో ఇందిరమ్మ ఇల్లు గృహ నిర్మాణము ప్రారంభించిన వారి వద్దకు వెళ్లి జరుగుతున్న పనులను పరిశీలించారు, వార్డ్ ఆఫీసర్లకు జియో టాకింగ్ చేయాలని లబ్ధిదారులందరూ గృహ నిర్మాణం మొదలుపెట్టే విధంగా చర్యలు తీసుకోవాలని తగు సూచనలు చేశారు, కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ శ్రీనివాసులు, వార్డ్ ఆఫీసర్లు తదితరులు ఉన్నారు

## ఇండ్లు లేని పేదలు ఇందిరమ్మ ఇళ్లు నిర్మించుకోవాలి

### - మున్సిపల్ చైర్ పర్సన్ కోనేటి పుష్పలత



**జడ్చర్ల అర్బన్, మేజర్‌న్యూస్:** ఇండ్లు లేని నిరుపేదలకు ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్లను నిర్మించుకోవాలని జడ్చర్ల మున్సిపల్ చైర్ పర్సన్ కోనేటి పుష్పలత అన్నారు. మంగవరం పట్టణం లోని 14 వ వార్డు నల్లకుంటలో 11 మంది ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలను ఆమె అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం పేదల కోసం ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్లను నిర్లక్ష్యం చేయకుండా కట్టుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు లక్ష్మమ్మ, స్వప్న,సత్యనారాయణ, తహసీన్, పద్మ ,హౌసింగ్ ఏఈ ఖాజామైనుద్దీన్,వార్డ్ ఆఫీసర్ శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నీతి ఆయోగ్ ర్యాంకింగ్‌లో దేశవ్యాప్తంగా టాప్5లో స్థానం గట్టు బ్లాక్

### - గట్టు బ్లాక్‌కు నితి ఆయోగ్ నుంచి రూ.1 కోటి పురస్కారం - జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్



**గద్వాల ప్రతినిధి మేజర్‌న్యూస్:** నీతిఆయోగ్ ర్యాంకింగ్‌లో దేశవ్యాప్తంగా టాప్%-%5లో స్థానం దక్కించుకున్న గట్టు బ్లాక్‌లో కృషి చేసిన అధికారులను అభినందిస్తూ, భవిష్యత్తులో అగ్రస్థాన లక్ష్యంగా పెట్టుకుని మరింత ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ అన్నారు. ఐడీఓసీ కాన్ఫరెన్స్ హాల్ నందు గట్టు ఆస్పిరేషనల్ బ్లాక్ ప్రోగ్రామ్ పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నీతి ఆయోగ్ విడుదల చేసిన 2024%-25 ఇ%4 డెల్టా ర్యాంకింగ్‌లో గట్టు బ్లాక్ దేశంలో 5వ స్థానం,జోన్%-%3లో 2వ స్థానాన్ని సాధించిందని తెలిపారు. ఈ విజయానికి గుర్తింపుగా గట్టు బ్లాక్‌కు నితి ఆయోగ్ నుంచి రూ.1 కోటి పురస్కారం దక్కిందని తెలిపారు.ఈ విజయం సాధించినందుకు గట్టు మండలంలోని అధికారులు, విభాగాధిపతులు, ఫ్రంట్ లైన్ సిబ్బందిని అభినందిస్తూ, భవిష్యత్తులో 100% కేపీఐ లక్ష్య సాధన కోసం ఇదే అంకితభావంతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. అదేవిధంగా ఆరోగ్య శాఖ కు సహకరిస్తున్న ఎస్ బి ఐ సంజీవని, భవిష్య భారత్, టీచ్ ఫర్ చేంజ్, ఎంవీ ఫౌండేషన్ వారిని అభినందించారు. ఆరోగ్యం, విద్య, వ్యవసాయం, మౌలిక సదుపాయాలు, సామాజిక అభివృద్ధి వంటి ఐదు కీలక రంగాలలో ఉన్న 39 పనితీరు సూచికలను సమర్థంగా నిర్వహిస్తూ,భవిష్యత్తులో ఉత్తమ ఫలితాలు సాధించాలని అన్నారు. ముఖ్యంగా మహిళలు మరియు పిల్లల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. ప్రస్తుతం గట్టు బ్లాక్ కంపోజిట్ స్కోర్ 69.43గా ఉండగా,దీన్ని మరింత మెరుగుపరచి 100% లక్ష్య సాధనవైపు ముందుకు సాగేందుకు అధికారులు కృషి చేయాలని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ నర్సింగ రావు,డిపిఒ నాగేంద్రం, జిల్లా వైద్య అధికారి సిద్ధప్ప, జిల్లా సంక్షేమ అధికారి సునంద, ఎంపిడిఒ చెన్నయ్య,ప్రోగ్రామ్ ఆఫీసర్ సంధ్య రాణి, ఆస్పిరేషనల్ బ్లాక్ ప్రోగ్రామ్ కో ఆర్డినేటర్ అఫ్జల్, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ లైటిక్' ఎడ్యుకేషన్ ప్రారంభం

### - మంత్రి శ్రీధర్ బాబు చేతుల మీదుగా ఆవిష్కారోత్సవం



**మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్:** 21వ శతాబ్దం విద్యా రంగాన్ని మార్చే దిశగా కీలకమైన అడుగు వేస్తూ ఎన్ లైటిక్ ఎడ్యుకేషన్ విద్యా సంస్థకు అంకురార్పణ జరిగింది. హైదరాబాద్‌లోని ఎన్ లైటిక్ సంస్థ కార్యాలయంలో సోమవారం జరిగిన కార్యక్రమంలో ఫ్యూచర్ రెడీ పేరిట సంస్థ ప్రారంభ బ్రోచర్ ను రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతను భవిష్యత్‌కు సిద్ధంగా ఉంచేలా నైపుణ్యాలు, వినూత్న విద్యను అందించడంలో ముందుండే నూతన తరం విద్యా సంస్థ ఎన్ లైటిక్' ఎడ్యుకేషన్ అని కొనియాడారు. ఇది సంప్రదాయ విద్యా విధానాలు, నూతన ప్రపంచ అవసరాల మధ్య ఉన్న అంతరాన్ని తగ్గించేందుకు ఒక గొప్ప ముందడుగుగా నిలుస్తుందని పేర్కొన్నారు. సంస్థ దూరదృష్టిని ప్రశంసించారు. ఈనాటి విద్యా వ్యవస్థ డిజిటల్ పరివర్తనతో కూడిన పరిశ్రమల అభివృద్ధికి అనుగుణంగా ఉండాలని.. భవిష్యత్ సాంకేతిక ప్రపంచం వైపు యువతను నడిపించేలా ఒక బలమైన పునాది వేయాలని ఆకాంక్షించారు. ఎన్ లైటిక్ స్థాపక బృందం వెలుపుగొండ క్రిష్ణకిరిటి , ముదవత్ ప్రేమ్ నాయక్ మాట్లాడుతూ సంస్థ లక్ష్యం %-% సాంకేతికతను ఆధారంగా చేసుకుని, పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా, సమగ్ర విద్యా పరిసరాలను ఏర్పాటు చేసినట్లు వివరించారు. వ్యక్తిగత అవసరాలకు తగిన అధ్యయన మార్గాలు, ఏఐ ఆధారిత విద్యా వేదికలు, ఆంత్రప్రెన్యూర్‌షిప్ అభివృద్ధి కార్యక్రమాలతో పాటు నెప్ 2020కు అనుగుణంగా నైపుణ్య ప్రామాణీకరణలు ఉన్నాయని వివరించారు. ప్రారంభ వేడుకలో ప్రముఖులు, విద్యావేత్తలు, యువ పారిశ్రామికవేత్తలు, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. కాగా పర్యావరణ బాధ్యతను ప్రతిబింబించేలా ఎన్ లైటిక్ బృందం.. మంత్రికి ఆకుపచ్చ మొక్కను బహుమతిగా అందజేశారు.

## వనపర్తి సబ్ రిజిస్టర్ కార్యాలయం భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తూ జిఓ ఇవ్వండి

### - మంత్రి పొంగులేటిని కలిసిన ఎమ్మెల్యే



**వనపర్తి ప్రతినిధి మేజర్‌న్యూస్** వనపర్తి జిల్లా కేంద్రంలో నూతన సబ్ రిజిస్టర్ భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తూ జీవోను విడుదల చేయాలని కోరుతూ వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి మంగళవారం రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ని ప్రత్యేకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వనపర్తి జిల్లా కేంద్రంలో సబ్ రిజిస్టర్ కార్యాలయా నూతన భవన నిర్మాణం పై విజ్ఞాపన సమర్పించడంతో .. సానుకూలంగా స్పందించిన మంత్రి త్వరలోనే భవన నిర్మాణాలకు సంబంధించిన జీవో విడుదల చేయనున్నట్లు హామీ ఇచ్చారని ఎమ్మెల్యే పేర్కొన్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే ...సీఎం ఎనుముల రేవంత్ రెడ్డి కి, జిల్లా ఇన్చార్జి మంత్రి దామోదర రాజనర్సింహ కి, జిల్లా మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు కి, పార్లమెంటు సభ్యులు డాక్టర్ మల్లు రవి కి, హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.


విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్యలో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

గద్వాల జిల్లా :

గద్వాల రూరల్, అయిజ, రూరల్, ఉండవెల్లి, కేటిదొడ్డి, గట్టు, రాజోలి, ఇటిక్యాల, ఎర్రవల్లి, వడ్డేపల్లి, మానోపాడు.

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.

సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు

8008622757

6305740350